వ్యవస్థాపకులు

**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు

**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు

**మునుగంటి వెంకట్రావు**


63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక


సంపుటి - 63 | మే 2025 | సంచిక - 12









63వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 63 | మే 2025 | సంచిక - 12

## గమనిక :

1962 జూన్ నెల నుండి ప్రారంభమై అవిచ్ఛిన్నంగా వెలువడుతున్న గానకళ 2024 సంవత్సరం డిశంబరు సంచిక తరువాత వెలువడలేదు.

దీనికి కారణం కేంద్రప్రభుత్వ నిర్దేశంలో పనిచేస్తున్న RNI సంస్థ అమలు పరుస్తున్న విధి విధానాల ఆటంకమే కారణం.

చాల నిర్దుష్టంగా, పటిష్టంగా అమలుచేస్తున్న నియమనిబంధనలు 'కళలు-సంస్కృతి' అంశాలుగా వెలువడుతున్న పత్రికలకు కూడా ప్రతిబంధకమై నిలిచాయి.

పత్రిక స్థాపించిన శ్రీ మునుగంటి వారి కుమారులమైన మేము కూడా కొనసాగించడానికి అనేక అడ్డంకులు ఎదురయినాయి. వాటిని ఇంకా అధిగమించవలసివుంది. ఈ ప్రయత్నంలో మూడు నెలలు గడిచిపోయాయి. ఇక వేచివుండలేక "దమ్మీ" పేరున వెలువరిస్తున్నాము.

## ఈ సంచికలో....


| | | | పేజిలలో |
|---|---|---|---|
| 1. | గతానికి స్వాగతం... స్థిత ప్రజ్ఞుడు — త్యాగరాజు. | - శ్రీ మల్లాది సూరిబాబు | 3 |
| 2. | నిజమైన విద్య | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 6 |
| 3. | భక్తి వృష్టిని కురిపించిన వాగ్గేయకారులు కీ.శే. శ్రీ విశ్వనాథం | - శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు. | 8 |
| 4. | The Role of HinduTemples in the promotion of Carnatic Music in the United States. | - Smt.Vijaya Kusuma Elapavaluru. | 12 |
| 5. | సంగీత క్షీరసాగర మథనం-ఆనందమోహనం. | - నారద | 19 |
| 6. | మహా కళాకారిణి మహాభినిష్క్రమణ | - శ్రీ వంకాయల వెంకటరమణమూర్తి | 21 |
| 7. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 23 |


## ముఖచిత్రం

1. "లాలిత్యం" కార్యక్రమంలో భాగంగా 23 మార్చ్ న హైదరాబాద్ లో లలిత హరిప్రియ సోదరీమణులలో ఒకరైన కుమారి భాస్కర లలిత గారికి భవ్యసమారోహంలో నివాళులు అర్పిస్తున్న దృశ్యం.
2. ప్రముఖ వైలన్ విద్వాంసులు శ్రీ ద్వారం దుర్గాప్రసాదరావు రచించిన "జీవాళి" పుస్తక ఆవిష్కరణ దృశ్యం.
3. తేది 8.6.2025 ఆదివారం కమలాకర వైభవం కార్య క్రమంలో... శ్రీ వి. కమలాకర రావు స్మారక జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవము. జీవన సాఫల్య పురస్కార గ్రహిత : ప్రపంచ ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసులు పద్మశ్రీ, నాదసుధార్ణవ డా. అన్నవరపు రామస్వామి గారు, విజయవాడ. ముఖ్య అతిథి : ప్రఖ్యాత గాత్ర విద్వాంసులు కళారత్న శ్రీ మోదుమూడి సుధాకర్ గారు, విజయవాడ.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

ganakala.in వెబ్ పేజీలో గానకళ పూర్వ సంచికలు, కొత్త సంచికలు చూడవచ్చు.

గతానికి స్వాగతం

# స్థిత ప్రజ్ఞుడు – త్యాగరాజు



- మల్లాది సూరిబాబు
ఫోన్ : 9182718656

సరళమైన భాషా సౌందర్యంతో అర్థవంతమైన మాటలకు సముద్రమంత సంగీతాన్ని జోడించి, రాగరత్నమాలికలతో నాదప్రియుడైన రామచంద్రుడే స్వయంగా యిష్టపడి వినేలా గానం చేసిన సంగీత ఋషి, నాదయోగి, త్యాగరాజు.

ఏమాత్రం సంగీతపరిజ్ఞానం కలిగిన వారైనా కర్ణాటక శాస్త్రీయ సంగీతాన్ని, త్యాగయ్యనూ వేరు చేసి చూడలేరు. శాస్త్రీయ సంగీతమంటే ఆమడదూరం పరుగెత్తే వారికి సైతం ఆసక్తిని కలిగించి, ఆయన కీర్తనలపై భక్తి విశ్వాసాలూ, విశేషంగా గౌరవాన్ని కలిగించినవి త్యాగరాజ కీర్తనలు. బొత్తిగా తెలుగుభాష తెలియని విద్వాంసులు చక్కగా త్యాగరాజ కీర్తనలు పాడేసి, వేదిక దిగుతూనే వారి వారి మాతృ భాషలోకి మారిపోయి మాట్లాడటం చూస్తూనే వున్నాం.

ఒక వ్యక్తి ఎన్ని కోట్లమందిని ప్రభావితం చేయగలడో చెప్పడానికి యిలాంటివారే సాక్ష్యం.

‘‘నాహం కర్తా, హరిః కర్తా’’యని రాముణ్ణే నమ్ముకుని, బ్రతికుండగానే తన ప్రాకృత చర్మ చక్షువులతో రాముణ్ణి చూసి తీరాలని పట్టుబట్టిన అసాధ్యుడైన రామభక్తుడు... త్యాగరాజు. దీనికి తోడు సంగీతజ్ఞుడు. సంగీతానికి ఇంతగా సేవలందించిన తెలుగువాడైన త్యాగరాజును గురించి ఎవరెవరో అక్కడక్కడ చెప్పుకోవడమే తప్ప ఆయన్ని గురించి క్షుణ్ణంగా తెలిసినవారు తక్కువే. ఆయనతో బాగా తిరిగిన శిష్యులలో తెలుగువారు లేకపోలేదు. తంజావూరు రామారావుగా పిలవబడే ఆయన శిష్యుడు పదహారణాల తెలుగువాడు. యింటిపేరు తంగిరాల. త్యాగయ్యకు చాలా సన్నిహితంగా మెలిగిన మిత్రుడు. కుటుంబ వ్యవహారాలు తానే చూసేవాడు. యిద్దరూ తిరువయ్యూర్ సంస్కృత పాఠశాలలో కలిసి చదువుకున్నారు.

రామారావు మృదంగం వాయించేవాడు. త్యాగరాజు పాడాలనుకున్నప్పుడు మృదంగంతో సిద్ధమై కూర్చునేవాడట. ‘సొగసుగా మృదంగతాళము’ జతగూర్చి అనే కీర్తన పుట్టడానికి బహుశా ఈయనే కారణమై యుండవచ్చు. త్యాగయ్య రామారావు మాటకు విలువనిచ్చేవాడు. జపేశునితో ఆస్తితగాదా విషయంలో ఈ రామారావే దగ్గరుండి, వ్యవహారం ముదిరి బజారున పడకుండా సుఖాంతం చేశాడంటారు. అర్హులైతే, అడిగిన వారికి కాదనకుండా సంగీతం చెప్పిన త్యాగరాజుతో బాగా సన్నిహితంగా మెలిగిన శిష్యులే పూనుకుని త్యాగయ్య జీవిత

విశేషాలు కొంతవరకూ రాశారు.

ఒకరి ప్రతిభా విశేషాలు మరొకరు బ్రతికుండగా సాధారణంగా మెచ్చుకోరు. పోయిన తర్వాత ఎక్కడా లేని ఎప్పుడూ లేని గౌరవం పుట్టుకొచ్చి ఆహా! యింద్రుడు! చంద్రుడూ! అంటూ పొగిడేస్తూంటారు ఇది లోక సహజం.

కాని, త్యాగరాజు జీవితం అలాంటిదిగాదు. నమ్మకున్న సిద్ధాంతాలకు కట్టుబడి చేతనైతే నలుగురికీ తోచిన సహాయం చేస్తూ, తన మానాన తాను హాయిగా పాడుకుంటూ జీవించాడు. ఆయన విరాగి. ఉన్నదానితో తృప్తిపడ్డాడు. లేనిదానికి ఏడవలేదు. తనకు సంగీతమే తోడూ - నీడ. సుఖమైనా, కష్టమైనా, అదే కన్నీరు కడవలై పాటినా కడుపునిండా పాడేసుకున్నాడే తప్ప, దేహి యని ఎవరిని యాచనచేసిన పాపాన పోలేదు. తనకు తానే నిందించుకున్నాడు. పరులను పన్నెత్తి మాటాడలేదు.

ఉంఛవృత్తి కూడా చాలా దర్జాగా చేశాడు. గౌరవంగానే సాగేది. ''ఉపకారి నేనైతే అపకారులయ్యేరు'' అనేవాడు తప్పునేరములెంచేవాడు కాదు.

అంతటి పురుషోత్తముడైన నాదయోగికి వంశమే లేకపోవడమేమిటి? అది అంతే! కర్మఫలం రామబ్రహ్మం చనిపోయేనాటికి త్యాగరాజు వయస్సు సరిగ్గా ఇరవై ఏళ్ళు. మొదటి భార్య ఎక్కువకాలం బ్రతకలేదు. ఆమె చెల్లెల్ని ద్వితీయ వివాహం చేసుకున్నా అదీ సాగలేదు. సీతాలక్ష్మి అనే కూతురు, కుప్పుస్వామి అల్లుడూ యిద్దరూ ఎక్కువకాలం లేరు.

త్యాగరాజ జీవితం సాఫీగా సాగలేదనేది నిజం.

కడుపునింపుకోవడం కోసం చుట్టూ ఉన్న శిష్యులకోసం నాలుగిళ్ళు తిరిగి ఉంఛవృత్తి చేసినా, కుటుంబ సమస్యలెలా తప్పించుకోవడం? రామబ్రహ్మం గతించిన తర్వాత, త్యాగయ్య తన తల్లితోనూ, సోదరులతోనూ కలిసే కొన్నాళ్ళు వున్నారు. సోదరుడైన పంచనదయ్య (జపేశం) రాత్రికి రాత్రే త్యాగరాజు భార్యనీ, కూతుర్నీ యింటి నుండి వెళ్ళగొట్టారు అంటారు.

రాత్రి తెల్లవార్లూ వీధి అరుగుమీద కూర్చుని జాగారం చేశారని ఒక కథ. ''భవనుత–మోహన'' రాగ కీర్తన అప్పుడే పుట్టింది.

''వేదసన్నుత భవము వేరు జేసితినను చు – నాదుపై పలికేరు నరులు'' అని వాపోయాడు. లోకంలో సర్వసాధారణంగా ఈ ఆస్తి తగాదాలు తెచ్చే మానసిక క్షోభ మాటల్లో వర్ణించలేం. తల్లికీ, తండ్రికీ, కడుపున బుట్టిన సంతానానికీ తేడాలొచ్చేస్తాయి. కడుపులో దాచుకోలేరు. బయటకు చెప్పలేరు. కొడుకులు, కూతుళ్ళతో వ్యవహారం ఒకలా వుంటే, కోడళ్ళతో మరోలా ఉంటుంది. వర్ణించడానికి మాటలు సరిపోవు.

ఎవరూ తగ్గరు. లొంగరు — యిలాటి పరిస్థితే త్యాగయ్యకు సంభవించింది.

కుటుంబం చీలిపోయిన సందర్భంలోనే ''నాదుపై పలికేరు నరులు'' అనే కీర్తన రాశినట్లుగా భావిస్తారు.

ఆ కాలంలో తంజావూరు రాజుల పరిస్థితి దుర్భరంగా ఉండేది. ఒకవైపు యుద్ధాలు, ఆక్రమణలూ, దాడులూ దోపిడీలు, మరో వైపు కరువు కాటక పరిస్థితులూ, అయినా తనకేమీ పట్టనట్లుగానే ఉన్నాడు త్యాగరాజు.

బందిఖానాలో ఉండి భద్రాచల రామదాసు పరమభక్తుడై పునీతుడయ్యాడు – **త్యాగరాజుకు ఆదర్శపురుషుడు రామదాసే.**

జైలులో వుండేవాడు బెయిలు కోసం ఏడుస్తాడు గాని, భక్తుడి పాటలు రాస్తాడనుకుంటారా? ఎవరైనా?

**నాదుపై పలికేరు నరులు శ్రీరామ**
**వేదసన్నుతభవము వేరు జేసితిననుచు ॥నా॥**

**1. పంచశర జనక, ప్రపంచమున గల సుఖము**
**నుంచువలె ననుచు మదినెంచితి గాని**
**పంచుకొని ధనము లార్జించుకొని సరి ఎవ్వ**
**రంచు మరి గతియు లేదంచు పల్కితినా ॥నా॥**

**2. దినము నిత్యోత్సవమున కాసజెందితి**
**నా మనసున యిల్లు ఒకటి యని యుంటిగాని**
**అనుదినము నొరుల మేలును జూచి తాళ**
**లేకను రెండు సేయవలెననుచు పల్కితినా ॥నా॥**

**3. ప్రాణమే పాటియని మానమే మేలంటి**
**గాని శ్రీరామ పరమానంద జలధి**
**శ్రీనాథ కులములో లేని దారినిబట్టి**
**జానెడుదరము నింప నొరుల పొగడతినా ॥నా॥**

**4. ఆజానుబాహు యుగశ్రీజానకీ పతి**
**పయోజాక్ష, శ్రీ త్యాగరాజనుత చరణ**
**ఈ జగతిలో నిన్ను పూజించు వారి**
**నవ్యాజమున బోచు సురాజునీవాడైన**
**నాదుపై పలికేరు నరులు**

స్థిత ప్రజ్ఞుడు కాబట్టి పాడి ఊరుకున్నాడు. రాముడిదగ్గరే ఏడ్చాడు. కళ్లు తుడుచుకున్నాడు. త్యాగరాజు లౌకిక జీవితానికి సంబంధించిన సంఘటనపై వెలువడిన ఈ కీర్తన మధ్యమావతిలో ఉండటంతో సంగీత కచేరీలలో చివరి అంశంగానే పాడాలి. ఒక వేళ పాడినా సమయం దృష్టిలో వుంచుకుని ఆఖరి ముద్రాచరణంతో పాడి ముగించేయటం కద్దు.

కష్టసుఖాలు కావడికుండలు. ఎంత ఆస్తి ఉన్నా బ్యాంకుల్లో ఎంతనింపినా ఎన్నేసి జాయింట్ ఎక్కౌంట్లున్నా వెళ్ళిపోయే సమయంలో మాత్రం ఎవరి ఎక్కౌంటువారిదే. కష్టపడి సంపాదించినా, అడ్డంగా వెనకేసుకున్నా అన్ని యిక్కడ మూలుగుతూ పడివుంటాయేగాని చిల్లి గవ్వ కూడా రాదు. ఈ సత్యం తెలిసినా తెలియనట్లే ఉంటారు కొందరు.

ఈ రహస్యం తెలిసినవాడు కాబట్టి సమయం తెలిసి పుణ్యములార్జించమని చెప్పాడు. చెప్పింది చేసి చూపించాడు. ఆయన కీర్తనలు పాడేసి మురిసిపోవడం తో బాటు అర్థం కూడా తెలిస్తే మరింత ప్రయోజనం.

భవతు! శుభం భూయాత్!

సుధా తరంగమ్

# నిజమైన విద్య



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ

చిన్నప్పుడు "చందమామ"లో పట్టువదలని విక్రమార్కుడికి భేతాళుడు చెప్పిన ఒక కథ నాకు చాలా నచ్చింది.అది ఒక కళాకారుడి కథ కావటం వల్ల అప్పుడు ఆసక్తిగా చదివాను.ఆ కథ గుర్తున్నంతవరకు క్లుప్తంగా చెప్తాను.

చాలాకాలం క్రితం అవంతీనగరంలో రామశర్మ అనే ఒక ప్రసిద్ధ వీణ విద్వాంసుడికి అనేక మంది శిష్యులుండేవారు. వారిలో ఆనందుడు సూక్ష్మగ్రాహి, జ్ఞానస్థుడు. అతనికి ప్రత్యేక శ్రద్ధతో విద్య నేర్పేవాడు రామశర్మ. అయితే, వయోభారంతో మంచానపడ్డాడు రామశర్మ.ఆనందుడికి ఇంకా నేర్పవలసిన విద్య మిగిలి ఉండగానే తనకు మరణం సమీపించటంతో తల్లడిల్లాడు రామశర్మ.తనవారసుడిగాఆనందుడినిచేయాలనుకుని, అతనిని ఒంటరిగా పిలిచి," నాయనా! ఆనందు.. నా పేరు నిలబెట్టేవాడివి నీవే. నీకు పరిపూర్ణంగా విద్య చెప్పే అవకాశం భగవంతుడు ఇవ్వలేదు.నీవు నేను నేర్పిన విద్యను నిత్య సాధనతో వృద్ధిచేసుకో. పెద్ద విద్వాంసుల సంగీతం వింటూ మెళకువలు గ్రహించు. నీకు నా వీణను బహుమానంగా ఇస్తున్నాను. నా ఆశీస్సుల వల్ల ఈ వీణ అపశ్రుతి పలుకదు. దివ్యనాదంతో శ్రోతలను సమ్మోహితులను చేయగల శక్తి ఈ వీణకు ఉంది దీనితో నీవు లోకంలో చిర యశస్సును పొందగలవు." అంటూ తన వీణను శిష్యుడిచేతిలో ఉంచి కన్నుమూశాడు రామశర్మ. ఆనందుడు గురువుగారు చెప్పినట్టు ఆ వీణతో ప్రదర్శనలు చేయటం ఆరంభించాడు. ఆ వీణ ధ్వని వినగానే శ్రోతలు ఆనందపవశులయ్యేవారు. కానుకలతో, సత్కారాలతో ఆనందుణ్ణి ముంచెత్తేవారు. ఆనందుడి ప్రతి ప్రదర్శనా దిగ్విజయం అయ్యేది. అచిరకాలంలోనే ఆనందుడి కీర్తి ఖండాంతరాలు దాటింది.

అయితే, ఆనందుడిని ఏదో తెలియని వ్యధ,వెలితి వెంటాడటం ఆరంభించాయి. తన మనోవ్యధకు గురువుగారి వీణయే కారణమని భావించి, ఒక అర్ధరాత్రి ఊరిబయటకు వెళ్లి, అక్కడ ఒక కొండరాయికి వీణను బలంగా మోది, ముక్కలుచేశాడు. ఇంటికి తిరిగి వచ్చి, ఆనాటి నుండి నిష్ఠగా కొన్ని నెలలు ప్రదర్శనలకు దూరంగా ఉండి,మరో వీణపై అకుంఠిత సాధనచేసి, పెద్దల ద్వారా విద్యను

విని, తనకు ఆత్మవిశ్వాసం కలిగాక, ఆ ఊరిలోని శివాలయంలో ప్రదర్శనకు సిద్ధం అయ్యాడు ఆనందుడు. చాలా కాలం విరామానంతరం ఆనందుడి ప్రదర్శన ఏర్పాటు కావడంతో శ్రోతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కచేరీ ఆరంభమయింది. మునుపటి కన్నా పరిపక్వతతో ఆనందుడు వీణాగానం చేయటంతో జనం హర్షధ్వానాలు మిన్నంటాయి. తదాదిగా అసంఖ్యాక ప్రదర్శనలు చేసి గురువుగారు ఆశించిన స్థాయిలో సాధన, శోధనలతో పేరుతెచ్చుకొని, రామశర్మకు తగిన వారసుడిగా లోకంలో పేరుతెచ్చుకున్నాడు ఆనందుడు.

కథ ముగిస్తూ భేతాళుడు విక్రమార్కుడితో ఇలా అన్నాడు : "ఓరాజా! ఆనందుడుకి మతి భ్రమించిందా? ఎందుకు గురువుగారి వీణ పగులగొట్టాడు? అది గురువుగారిని అవమానించడం కాదా? అయాచితంగా లభించిన అద్భుత వీణతో అసమాన కీర్తి సంపాదించక, తిరిగి మామూలు వీణను చేబట్టి శ్రమకోర్చి సాధనచేయాల్సిన అవసరం ఆనందుడికి ఎందుకు వచ్చింది? అది అతని అహంకారానికి పరాకాష్ట కాదా? దీనికి సరియైన సమాధానం తెలిసీ చెప్పకుంటే నీ తల వెయ్యి వక్కలవుతుంది."

అప్పుడు విక్రమార్కుడు భేతాళుడితో ఇలా అన్నాడు: ఆనందుడు గురువుగారు గతించిన తరువాత చేసిన ప్రదర్శనలు విజయవంతం అవటంలో గొప్పతనమంతా తనది కాదు; గురువుగారి వీణది అని గ్రహించాడు. ఆ వీణ అపస్వరాన్ని సుస్వరం చేయగలదు. కనుక ఆనందుడికి సాధన అవసరం లేదు. అది తనకు పేరు తెస్తుంది కానీ విద్యను పెంచదు. గురువుగారు చెప్పిన విధంగా సాధన చేయటం, పెద్ద విద్వాంసుల విద్యలోని మెళకువలు ఆకళింపు చేసుకోవటం ఆనందుడికి నిత్య ప్రదర్శనలతో వీలు కాలేదు.నిజమైనకళాకారుడికిసాధనతో,స్వయంకృషితో సాధించిన కీర్తి పైనే దృష్టిఉంటుంది.అయాచితంగా వచ్చే అదృష్టంపై ఉండదు. గురువుగారు కఠోర పరిశ్రమతో సృష్టించిన వీణతో తాను కష్టపడకుండా పేరు తెచ్చుకోవటం ఆనందుడికి రుచించలేదు. సంపూర్ణంగా విద్యను నేర్వటం ఆ వీణ ఉన్నంతవరకూ ఎవరికీ సాధ్యపడదు.గురువుగారు తనను పరీక్షించదలిచి తనకు ఆ వీణ ఇచ్చారని అర్థం చేసుకున్నాడు. అందుకే ఆనందుడు గురువుగారి వీణను పగులగొట్టి, తనలోని నిజమైన కళాకారుడిని నిద్రలేపి, గురువుగారు సూచించిన పద్ధతిలో సాధనచేసి, ఆయన వారసుడిగా పేరుతెచ్చుకున్నాడు." ఆవిధంగా రాజుకు మౌనభంగం కావడంతో, శవంలోని భేతాళుడు తిరిగి చెట్టెక్కాడు.

(గురువుగారిని / పేరొందిన విద్వాంసుల్ని నిరంతరం అనుకరిస్తూ, అది తమ ప్రతిభ అని భ్రమపడుతూ 'చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకునేవారికి' కనువిప్పు ఈ కథ ...)

# భక్తి వృష్టిని కురిపించిన వాగ్గేయకారులు కీ.శే. ముష్టి విశ్వనాథం (1914-1982)

- ఆకొండి శ్రీనివాసరాజారావు



సంగీతం యొక్క పరమ ప్రయోజనమైన మోక్షసాధన కోసమే కీర్తనలు రచించి, పేరు ప్రతిష్ఠలకోసం ఏమాత్రమూ ఆశించకుండా తమ జీవితాంతం వరకు భక్తి మార్గంలో నడచిన ధన్యజీవులు ఎందరెందరో మన భరతావనిలో ప్రభవించారు. అటువంటి స్వార్థరహితులైన భక్తవాగ్గేయకారుల వలన మన భరత భూమికి ఎంతో పవిత్రత చేకూరింది అనడం అతిశయోక్తి కాదు. అలాంటి వారికోవకు చెందిన వాగ్గేయకారులు ముష్టి విశ్వనాథం. ముష్టి వారి వంశం భక్తి, సంగీతాలకు నిలయం అని చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఆస్థానకవి అయిన శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రితో ముష్టివారికి బంధుత్వం ఉంది. విశ్వనాథం 1914 లో పశ్చిమగోదావరి జిల్లాలో పవిత్ర గోదావరి తీరగ్రామమైన సిద్ధాంతంలో జననమొందారు. వీరి తల్లిదండ్రులు సీతమ్మ, శేషయ్య. ఈ దంపతులు ఎక్కువగా అన్నదానం చేసేవారు. సీతమ్మ ఎంతో శ్రద్ధాభక్తులతో అన్నదానానికై వంటచేసేవారు.

ప్రఖ్యాత కవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి వీరి బంధువర్గంలో వారిని తెలుసుకొన్నాంకదా! ఒకసారి వారు, ముష్టి వారి ఇంట జరుగుతున్న అన్నదానాన్ని గమనించి, అన్నదానానికి ఎంతో ప్రసిద్ధిచెందిన డొక్కా సీతమ్మగారే ముష్టి సీతమ్మగా మళ్ళీ పుట్టిందని ప్రశంసించారంటే వీరు ఎంతగా అన్నదానం చేసేవారో మనకు తెలుస్తుంది.

సీతమ్మ ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు, తరంగాలు, రామదాసు కీర్తనలు వంటివి ఎంతో శ్రావ్యంగా పాడుతూ ఉండేవారు. అంతేకాదు ఆమె కూడా స్వయంగా ఎన్నెన్నో కీర్తనలు రచించి గానం చేసేవారు.

ఒకసారి సీతమ్మ అటక ఎక్కి పొరపాటున కింద పడిపోయారట. ఎవరైనా కిందపడితే అమ్మా అంటూ బాధపడతారు. కానీ సీతమ్మ బాధపడకుండా 'కాలము వృధాగా గడుపుచుంటిని' అనే కీర్తన అప్పుడు ఆశువుగా పాడారట. దీనిని బట్టి ఆమె జీవితమంతా సంగీతమయంగా, అపారమైన భక్తితో, కీర్తనల రచనతో, గానంతో సాగిందని మనకు అర్థం అవుతుంది.

విశ్వనాథంకు సంగీతజ్ఞానం, భక్తి తమ తల్లి సీతమ్మనుంచి ఉగ్గుపాలతోనే సంక్రమించాయి. వీరి విద్యాభ్యాసం ఏ పాఠశాలలోనూ కాకుండా తల్లి ఒడిలోనే జరిగింది. పాఠశాలలో విద్యాభ్యాసం చేయకపోతేనే పాటలు (కీర్తనలు) వ్రాసే శక్తి భగవదనుగ్రహం చేతవారికి లభించింది. ఎన్ని శాస్త్రాలను అధ్యయనం చేసినా వాగ్గేయకారత్వం సిద్ధించాలంటే అపారమైన భగవత్ కృప ఉంటేనే అది సాధ్యం అన్నది నిర్వివాదాంశం.

విశ్వనాథం సంగీతాన్ని తమ శిష్యులకు నేర్పుతూ పలు ప్రాంతాలలోని దేవాలయాలలో భజనలు చేస్తూ తమ జీవితాన్ని గడిపారు. అపారమైన భక్తితో, తాదాత్మ్యంతో, ఆర్తితో వీరు పాడుతుంటే భక్తులు అందరూ మైమరచిపోయేవారు. వీరి సోదరులు ముష్టి గురుమూర్తి ఆలయాలలో ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసేవారు. గురుమూర్తి గొప్ప భక్తులు. అనునిత్యం హరిస్మరణ చేసేవారు. గురుమూర్తి ఎన్నో మహిమలు చూపించారు కూడా. ఆ రోజులలో ఎన్నెన్నో ఆలయాలలో గురుమూర్తి ప్రవచనం, విశ్వనాథం భజన జరిగేవి. విశ్వనాథం పాడుతుంటే గురుమూర్తి బ్రహ్మానందాన్ని పొందేవారట. సిద్ధాంతం, వేలివెన్ను, ర్యాలి, తణుకు, ఉండ్రాజవరం, కల్దరి ఇలా ఎన్నెన్నో గ్రామాలలో విశ్వనాథం తన శిష్యబృందంతో కలసి భజనలు చేస్తూ, ఎన్నెన్నో ఏకాహాలు, సప్తాహాలు విజయవంతంగా నిర్వహించారు.

వీరు దర్శించిన దేవాలయాలలోని దేవతామూర్తులకు జరిగే ప్రభాత సేవ నుంచి పవ్వళింపు సేవవరకూ వివిధ సేవలకు సంబంధించిన కీర్తనలు రచించి, ఆయా సందర్భాలలో గానం చేసేవారు. ఒకసారి ద్రాక్షారామంలో ఎన్నో కీర్తనలు రచించిపాడారట.

వీరు ఎన్నెన్నో ప్రాంతాలలో భజనకార్యక్రమాలలో పాల్గొన్నా, ధనార్జన చేయాలనే తలంపు వీరికి ఏమాత్రం ఉండేది కాదు. నిర్వాహకులిచ్చే తృణమో పణమో స్వీకరించి తృప్తి పడేవారు. ఆ తృణమో పణమో కూడా ఒక్కొక్కసారి ఇంటికి చేరేదికాదు. అవసరమైన వారికి దానం చేసేసి వట్టి చేతులతోనే ఇల్లు చేరేవారు. వీరి సోదరులు గురుమూర్తే, విశ్వనాథం సంసారభారాన్ని కూడా మోసేవారట.

విశ్వనాథం వారి శిష్యగణం చాలా పెద్దది. పళ్ళావఝ్ఝుల శ్రీరామచంద్రమూర్తి (టేకిరామం), గుడిమెట్ల సుబ్రహ్మణ్యం, మద్దూరి రామం, హోతా సత్యనారాయణ, ముసునూరి కృష్ణమూర్తి, ఆళ్ళ సుబ్రహ్మణ్యం ఇలా ఎందరో వీరి శిష్యులు. ఇంకో విశేషం ఏమిటంటే ప్రస్తుతం కంచికామకోటి పీఠానికి ఉత్తరాధికారిగా బాధ్యతలను స్వీకరించిన శ్రీశ్రీశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామిజీ (దుడ్డు సత్య వేంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ శర్మ ద్రావిడ) వారి నానమ్మగారైన దుడ్డు సుబ్బమ్మ కూడా విశ్వనాథం శిష్యురాలే. సుబ్బమ్మకూడా పలు కీర్తనలు రచించారు. ప్రస్తుతం భజనలలో మంచి పేరు సంపాదించిన ఆచంట శ్రీనివాస్, టేకిరామం శిష్యులు. అంటే విశ్వనాథంకు ప్రశిష్యులు.

విశ్వనాథం అక్కగారైన పేరమ్మ చావలివారి కోడలు. వీరు కూడా ఎన్నో కృతులు, కీర్తనలు కూర్చారు.

విశ్వనాథం భార్యపేరు కూడా సీతమ్మే. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ముగ్గురు కుమారులు. వీరిలో ప్రస్తుతం ఒక కుమార్తె శేషారత్నం మాత్రమే జీవించి ఉన్నారు. విశ్వనాథం దంపతులది ఎంత అన్యోన్య దాంపత్యం అంటే వీరిద్దరూ ఒకేసారి 1982 లో శివైక్యం చెందారు.

**వాగ్గేయకారులుగా విశ్వనాథం**

విశ్వనాథం ఎన్నెన్నో కృతులు రచించారని తెలుస్తోంది కానీ ప్రస్తుతం లభిస్తున్నవి నలభైమాత్రమే. ఈ కీర్తనల్ని 'శ్రీరామ భజన కీర్తనలు' అనే పేరుతో బెల్లంపూడి మహాశివరాత్రి ఏకాహ కమిటీ రజతోత్సవాల సందర్భంగా ప్రచురించారు. ఈ నలభై కీర్తనలలో ఇంచుమించు అన్ని కీర్తనలను విశ్వనాథం ప్రశిష్యులైన ఆచంట శ్రీనివాస్ చక్కగా పాడతారు. ఈ కీర్తనలు నొటేషన్స్ తో ప్రచురితం కాలేదు. కేవలం సాహిత్యం మాత్రమే ప్రచురితం అయ్యింది.

ఇందు వినాయకునిపై ఒక కీర్తన, సరస్వతీ మాతపై ఒక కీర్తన, ఆంజనేయునిపై రెండు కీర్తనలు, దుర్గాదేవిపై ఆరు కీర్తనలు, ఈశ్వరునిపై రెండు కీర్తనలు, కన్యకాపరమేశ్వరిపై ఒక కీర్తన, కృష్ణుని మంగళహారతి ఉన్నాయి. మిగిలిన కీర్తనలు రామునిపైన, కృష్ణునిపైన వ్రాసినవి.

వీరు దుర్గాదేవిపై సామరాగం, ఆదితాళంలో రచించిన కీర్తనను గమనిస్తే నారాయణ తీర్థులవారి 'జయజయదుర్గే'

తరంగం జ్ఞప్తికి వస్తుంది.

**ప.** **జయజయదుర్గే – కనకదుర్గే**
**జయకరుణాకరి – భక్త సంసర్గే**

**అ.ప** **జయ జయ శంకరి – హే దుర్గే దుర్గే**
**జయ జగదీశ్వరి – జితవైరి వర్గే**

**చ.** **సరస సద్గుణ భూషణి అంబ**
**సకలలోక పావనీ జగదంబ**
**శాశ్వతానంద దాయినీ అంబ**
**విశ్వనాథపోషిణీ దుర్గాంబ**

వీరు పల్లవి, అనుపల్లవి, ఒక చరణంతో కృతి పద్ధతిలో కొన్నింటిని రచించారు. మరికొన్నింటిలో మాత్రం రెండు, మూడు చరణాలు కనిపిస్తున్నాయి.

వీరు స్వనామ ముద్రను ఉపయోగించారు. విశ్వనాథ వినుత, విశ్వనాథ పోష, విశ్వనాథ వరద, విశ్వనాథకవి పోష, విశ్వనాథపాల వంటి ముద్రలు ఉపయోగించారు. బేగడ రాగంలో **'సరసిజదళలోచన'** అనే ఆదితాళ కీర్తనలో **'సామజవరగమనా'** అంటూ ప్రయోగించి త్యాగయ్యను, కాపి రాగంలో **'పిలచిన పలుకవురా'** అనే ఆదితాళ కీర్తనలో **'వనమున రాతిని వనితగ జేసిన'** అంటూ ప్రయోగించి రామదాసును జ్ఞప్తికి తెచ్చారు.

పల్లవికి, అనుపల్లవికి ద్వితీయాక్షర ప్రాసను, అలాగే చరణంలోను చాలా వరకూ ద్వితీయాక్షర ప్రాసను పాటించారు. బిలహరి రాగం, ఖండచాపు తాళంలో రచించిన **'నీవాడనురా రామా'** అనే కీర్తన చరణంలోని ద్వితీయాక్షర ప్రాసను గమనించండి.

**చ.** **నిగమాంత సంచార నిఖిలలోకాధార**
**ఖగవాహన శౌరి కౌస్తుభాలంకార**
**నగుమోము జూపి నన్నాదరింపగరార**
**వగజూపకురా విశ్వనాథనుత రఘువీర**

ఈ చరణంలోని అంత్యప్రాసను కూడా మనం గమనించవచ్చు.

విశ్వనాథం వివిధ క్షేత్రాలను దర్శించినప్పుడు కీర్తనలు రచించారని తెలుసుకొన్నాం కదా! ఆయా క్షేత్రాల ముద్రలను కూడా ఆకీర్తనలలో పొందుపరచారు. వాటిని పరిశీలిద్దాం.

కాంభోజి, ఆదితాళ కీర్తన **'అంబాశంకరీ'** లో

**'తారకాపురి గోస్తనీ నదీ తీరమున**
**కరుణతో వెలసిన కనకదుర్గాంబ'**

తారకాపురి అంటే తణుకులో, గోస్తనీ నదీ తీరంలో ఉన్న కనకదుర్గపై రచించిన కీర్తన ఇది. అలాగే **'జయలలితే'** అనే షణ్ముఖప్రియ రాగ కీర్తనలో కూడా పైన పేర్కొన్న విధంగానే క్షేత్రముద్ర కనిపిస్తోంది.

**'కారుణ్యగుణసాంద్ర'** అనే శంకరాభరణ రాగకీర్తనలో కూడా **'తారకాపుర గోస్తనీ నదీ తీరవాసుని'** అంటూ క్షేత్రముద్ర కనిపిస్తోంది. **'జగదోద్ధారణ'** అనే బేగడ రాగ కీర్తన ధవళేశ్వరంలో వ్రాసినదని క్షేత్రముద్రను బట్టి తెలుస్తోంది. అలాగే ధవళేశ్వరంలోని అగస్త్యేశ్వరునిపై **'హరాహరా అగస్త్యేశ్వరా'** అనే కీర్తన వాచస్పతి రాగం ఆదితాళంలో రచించారు. ఇందులో కూడా **'ధవళేశ్వర పురమునందు'** అంటూ క్షేత్రముద్రను గమనించవచ్చు. **'తుల్యభాగ'** నది ఒడ్డున గల సంగమేశ్వరునిపై సరస్వతి రాగంలో ఆదితాళంలో **'సంగమేశ్వరా మంగళకరా'** అనే కీర్తన రచించారు. దీనిలో **'తుల్య భాగవాసా'** అంటూ నుతించారు.

**'యేమిరరామ'** అనే బేగడ రాగం, ఆదితాళ కీర్తనలో **'వాసిగ సిద్ధాంత పురనివాసుడు విశ్వనాథుడెపుడు వినుతి శాయగను'** అంటూ తన నివాస గ్రామమైన సిద్ధాంతం పేరును పేర్కొన్నారు.

కల్యాణి రాగం ఆదితాళంలో **'కావుమమ్మ కరుణాంతరంగిణి'** అనే కీర్తన పెనుగొండలో వెలసిన కన్యకాపరమేశ్వరి అమ్మవారిపై రచించినది. 'పావనమౌ పెనుగొండపురము' వెలసినదని, 'కుసుమ శ్రేష్ఠి' కుమార్తెగా జన్మించినదని 'విష్ణువర్ధనుని మదమును అణచిన వీరమాత'

అని ఈ కీర్తనలో అమ్మను విశ్వనాథం వారు సన్నుతి చేసారు. ఈ కీర్తన ముక్కామలలో వ్రాసినదని, ఈ కీర్తనలోని మూడవ చరణాన్ని గమనిస్తే తెలుస్తుంది.

**'పంకజాక్షి ముక్కామలపురమున**
**వెంకటేశ భక్తవరుల మనమున**
**శంకదీర్చి చేకొనవమ్మ'**

ఇంక వీరు ఉపయోగించిన రాగాలు చూస్తే అన్నీ ప్రసిద్ధరాగాలే. కల్యాణి, ఖమాస్, అఠాణా, కానడ, సామ, కాంభోజి శహన, ఆనందభైరవి, షణ్ముఖప్రియ, శ్రీరాగం, శంకరాభరణం, బిలహరి, కాపి, హిందోళ, సురటి, బేగడ, మోహన, భైరవి, సరస్వతి వాచస్పతి, ఆరభి, తోడి, కేదారగౌళ ఈ రాగాలను ఉపయోగించారు. ఆది, రూపక, ఖండచాపు, మిశ్రచాపు తాళాలు వాడారు.

తమ గానామృతంతో, స్వీయ రచనలతో జనులందరిపైనా భక్తి వృష్టిని కురిపించిన ముష్టి విశ్వనాథం, భజన అనే సత్ సంప్రదాయాన్ని తమ శిష్యులకు అందించి, దానిని తరతరాలుగా కొనసాగేలా చేసిన ధన్యజీవి. వీరి కీర్తనలు భద్రపరచవలసిన అవసరం ఎంతో ఉంది. వీరి శిష్య, ప్రశిష్యుల గానంలో విశ్వనాథం ఎప్పుడూ చిరంజీవే.

**References**


1) శ్రీరామ భజన కీర్తనలు – గ్రంథకర్త ముష్టి విశ్వనాథం

2) శ్రీ దెందులూరు శేష సూర్యనారాయణ (ముష్టి విశ్వనాథం మేనల్లుని కుమారులు) Whatsapp ద్వారా పంపిన సమాచారం

3) శ్రీమతి కోట శేషారత్నం (ముష్టి విశ్వనాథం కుమార్తె) తో ఇంటర్వ్యూ

4) శ్రీ ఆచంట శ్రీనివాస్ (ముష్టి విశ్వనాథం ప్రశిష్యులు) తో ఇంటర్వ్యూ.


('గానకళ' సంగీతమాస పత్రిక మే నెల 2025 లో ప్రచురితం)




## 'మార్ని'కి ఎన్టీఆర్ కీర్తి పురష్కారం

### ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకుంటున్న జానకిరామ చౌదరి

సాహిత్య, సాంస్కృతిక రంగాలకు విశేష సేవ చేస్తున్న కాకినాడకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, సంగీత ప్రోత్సాహకులు శ్రీ మార్ని జానకిరామ చౌదరికి ఎన్టీఆర్ కీర్తి పురస్కారం లభించింది. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో శనివారం నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాతృ భాష, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాంస్కృతిక సేవాతత్పరులకు పురస్కారాలు అందజేశారు. కాకినాడకు చెందిన మార్ని జానకిరామ చౌదరికి శాసన సభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా పురస్కారాన్ని అందించారు.

# The Role of Hindu Temples in the Promotion Of Carnatic Music In The United States

**Vijaya Kusuma Elapavaluru, USA**

**Abstract:**

This article explores the vital role Hindu temples play in preserving and promoting Carnatic music throughout the United States. Beyond serving as places of worship, these temples function as comprehensive cultural centers where South Indian musical traditions are maintained and transmitted to new generations in the diaspora. Following increased Indian immigration after 1965, temples emerged as spaces providing both spiritual comfort and cultural continuity for displaced communities. The article traces how pioneering institutions like the Ganesha Temple in Queens and the Sri Venkateswara Temple in Pittsburgh established templates for combining traditional practices with American adaptations. Temple spaces host performances serving multiple purposes - from devotional expression to cultural preservation - while also functioning as educational centers where children learn Carnatic music through both formal instruction and cultural immersion. These institutions navigate complex generational dynamics as first-generation immigrants (who approach music with devotional motivation) pass traditions to American-raised children (who often view it through the lens of skill-building and identity formation). Through thoughtful adaptation, Hindu temples have evolved into cultural laboratories where traditional Carnatic ragas resonate in American contexts, ensuring this classical tradition continues to thrive among Indian American communities while fostering pride in Indian heritage.

The relationship between Hindu temples and Carnatic music in the United States is a profound and multifaceted one, rooted in centuries-old traditions from South India and adapted to the unique challenges and opportunities of the American diaspora. Hindu temples in the United States have emerged not only as places of worship but also as vibrant cultural hubs that preserve, promote, and transmit Carnatic music, a classical South Indian art form.

Hindu temples stand as architectural splendors in the sprawling American landscape, - their ornate gopurams (towers) and intricate sculptures offering glimpses of South Asian aesthetic sensibilities. Yet these sacred spaces function far beyond their ritualistic purposes. For immigrant South Indian communities, temples serve as multidimensional cultural hubs where religious practices, musical traditions, educational initiatives, and social interactions converge to recreate elements of India within American borders. This article explores how Hindu temples in the United States have evolved into critical platforms that sustain and promote Carnatic music tradition among South Indians in America, particularly through their function as performance venues, educational centers, community gathering spaces, and connectors to ancestral homeland.

**Historical Foundations: Temple Music in South India**

The relationship between South Indian temples and the performing arts is deeply rooted

in the subcontinent's religious and aesthetic traditions, forming an enduring symbiosis that continues to influence contemporary religious and musical practices in both India and the diaspora. Temples in South India have long functioned as ritual, cultural, and educational centers, where music and dance were not mere adjuncts to worship but integral expressions of bhakti (devotion) and dharma (cosmological order).

Architecturally, the prominence of designated performance spaces within temple complexes—such as the natyamandapa (dance pavilion) and sangeetamandapa (music hall)—signals the institutionalized role of the arts. These mandapas were not built merely for aesthetic or celebratory purposes but were embedded within the liturgical and agamic structures of temple worship. Their placement, acoustics, and symbolic iconography were aligned with shilpa shastra (texts on temple architecture), reflecting a broader worldview where artistic expression was a conduit for divine communion (Younger, 2002; Vatsyayan, 1997).

The musical traditions cultivated in these temples were equally sophisticated. Temple musicians—often from hereditary lineages such as the Sthānamars - temple functionaries who hold a specific position or responsibility ("Sthānam" means place or position) within the temple, Nayanakkarār (nadaswaram and tavil artists), Oduvārs (Saiva singers), Melakkarārs (Kerala temple percussionists), and Bhagavathārs (who performed Harikatahas or devotional discourses) - were deeply embedded in the temple's daily functioning. These artists underwent rigorous training within the guru-śisya paramparā, preserving complex oral repertoires that spanned stotras (invocatory hymns), nagara sankìrtana (processional pieces), naivedya (food offering rituals), and other major festival performances. Their music followed strict temporal and modal regulations, including the performance of rāgams and tālams suited to the yāma (time of day), the nature of the deity, and the ritual phase, reflecting a cosmic rhythmizing of devotional time (Terada, 2008). Importantly, music was not merely functional; it was also a form of kainkaryam (offering). In several temples, daily rituals are incomplete without the acoustic presence of nādaswaram-tavil ensembles, making sound itself a liturgical necessity.

Temples were also incubators for devotional composition, giving rise to a vast corpus of sacred music that merged literary, philosophical, and musical dimensions. The works of Annamacharya (15th century), whose sankìrtanas (Telugu compositions) were dedicated to Lord Venkateswara of Tirumala, exemplify how personal devotion was formalized into temple repertoire. His songs were inscribed on copper plates and archived within the temple, an early example of institutional preservation.

The Carnatic Trinity—Tyàgaraja, Muttusvàmi Dìkshitàr, and Syàma Shàstri—active during the late 18th and early 19th centuries, further exemplified this fusion of music and ritual. Their compositions were not merely artistic expressions but vehicles of spiritual philosophy, imbued with bhakti (devotion), nāda yoga (the philosophy of sound), and scriptural allusions. Dikshitar's compositions were often deeply ritualistic and site-specific, designed for performance in particular temples and festivals. His celebrated Navāvarana kritis map musically onto the Sri Vidya puja performed

at the Kamalamba shrine in Tiruvarur - each piece corresponding to one of the nine āvaranas (enclosures) of the Sri Chakra.

South Indian temples were not only sacred sites but also vibrant sonic and performative ecosystems, sustaining a continuous tradition of devotional expression through music, dance, and harikatha kālakeshepam (devotional discourse). Temples served as multi-sensory theatres of devotion, where music was performed in situ, as part of living worship. It was deeply participatory, often involving recitation of sacred texts, and open-air processions accompanied by music, which blurred the boundaries between performer and audience, sacred and secular, individual and collective.

These foundational elements have deeply shaped the musical and ritual consciousness of South Indian communities in the United States. Hindu temples across the USA function as aural sanctuaries, preserving and reinterpreting sacred traditions in new cultural contexts. They function as central institutions that significantly contribute to the preservation of traditional practices and adaptive transformation of Carnatic music, thereby sustaining cultural identity across generations.

**Rooting Sacred Space: The Emergence of Hindu Temples in the American Landscape**

The development of Hindu temples in the United States closely followed successive waves of Indian immigration after the passage of the 1965 Immigration and Nationality Act. Prior to this legislative shift, the Indian population in America remained relatively small, comprising primarily students, scholars, and temporary workers. However, as immigration expanded in the early 1970s, so too did the desire among Indian immigrants to preserve and express key aspects of their cultural and religious life—including food, entertainment, language, and spiritual practice. This growing cultural need catalyzed the establishment of Hindu temples across the country.

For many Indian immigrants experiencing cultural dislocation and social marginalization, these temples offered not only a place of worship but also a source of psychological grounding. Through rituals, classical music and dance performances, philosophical lectures, and heritage language instruction, temples became vital centers of community life. As Majumdar insightfully remarked, "Temple is a small version of India itself—things that are experienced in daily life in India are reproduced and materialized by priests and devotees every day inside the temple." This reflection captures the temple's function as a cultural microcosm—evoking the homeland through sensory immersion in architecture, incense, food, and the resonant sounds of devotional chanting and classical performance.

**Pioneering Temples: Cultural Anchors in a Foreign Land**

While there are over a 1000 temples across the length and breadth of the US today, the story of Hindu temple-building in America began in a modest living room in Queens, New York, where Dr. Alagappa Alagappan, a Tamilian civil servant at the United Nations, convened the first meeting of the Hindu Temple Society of North America in 1970 (Hanson, 2001). A native of Chettinad—a region renowned for its mercantile communities and temple-building traditions—Dr. Alagappan envisioned a sacred space that would serve as a

"spiritual embassy" for Hindu immigrants. This vision materialized as the Sri Maha Vallabha Ganapati Devasthanam (popularly known as the Ganesha Temple), consecrated in 1977.

This temple's importance extended well beyond its ritual functions, marking a groundbreaking development in the landscape of Hindu worship in the United States. Situated in Flushing—one of the most ethnically diverse neighborhoods in the country—it exemplified the adaptive strategies employed by Hindu immigrants seeking to establish sacred space in a new cultural setting. As the first major Hindu temple in North America, its rapid expansion—including the construction of a 16,000-square-foot auditorium, wedding hall, and industrial kitchen by 1997, as well as media initiatives like the television program Ganeshvani and the newsletter Ganeshanjali—demonstrated how temples could evolve into dynamic cultural institutions. Its model of integrated religious, social, and educational programming became a prototype for subsequent Hindu temples across the United States.

In 1976, the Sri Venkateswara (SV) Temple in Pittsburgh became the first traditional Hindu temple in the U.S. modeled on the Tirupati Temple in Andhra Pradesh. Funded by the Tirumala Tirupati Devasthanam (TTD) and Indian immigrants, its construction on a hillside mirrored the sacred geography of Tirumala. Ethnomusicologist Yuko Eguchi's fieldwork (2006–2008) reveals how the SV Temple became a microcosm of India itself, with rituals like the Venkateswara Abhishekam recreating the sonic landscapes of Tirupati through Vedic chants, nadaswaram (double-reed wind instrument), and tavil (drum).

Eguchi and Rayaprol describe how contextual adaptations are also evident in how temples operate: rituals shifted to Sundays to accommodate work schedules, and Carnatic music classes for children incorporated Western pedagogical tools. The temple served multiple functions: "one, it is a religious site where people meditate and are purified; two, it is a cultural and entertainment site where people perform Indian music and dance; three, it is an educational site where children learn the language and history of India; and four, it is a socializing site where people get together" (Eguchi, 2008).

Other notable institutions include the Malibu Hindu Temple (completed in 1981), serving Southern California's South Indian community with its “Sanskriti” program offering weekend classes in Carnatic music, Bharatanatyam, and regional languages. The Sri Siva Vishnu Temple in Livermore, California, exemplifies the pluralistic ethos of American Hinduism, hosting music concerts and dance programs that showcase South Indian traditions, with early fundraising concerts featuring legends like M.S. Subbulakshmi, Ravi Shankar, and Bhimsen Joshi.

**Music and Dance: From Ritual to Stage**

The integration of religion into daily routine illustrates how temples provide structural continuity for traditional Indian lifestyles in the American context (Mazumdar & Mazumdar, 2008). Within this framework, musical performances serve multiple functions that extend beyond entertainment. At the SV Temple in Pittsburgh, ritual ceremonies like the Venkateswara Abishekam feature five distinct musical elements: Vedic chants by priests, bell instruments, devotees' chanting, devotional

songs (bhajans), and solo Carnatic style songs. These elements create a sonic environment that transports participants to India through auditory means.

In the United States, Hindu temple spaces have undergone significant contextual adaptation, particularly in the realm of ritual performance and collective worship. While in India, devotional practices are often characterized by individualized or family-based observances—such as silent prayer or personal offerings—temples in the American context have restructured these traditions to emphasize communal participation. One prominent example of this shift is the practice of collective chanting of mantras and stotrams, performed in unison by congregants. This modification not only aligns with the architectural and social design of American temple life, which often centers around scheduled group events, but also serves a vital cultural function. Through shared ritual expression, immigrant Hindu communities cultivate a sense of unity and belonging, reinforcing communal bonds in a society where religious identity can be both a point of connection and differentiation. As one temple priest noted, “when all the devotees get together and chant together in unison, it creates a heavenly atmosphere as if the collective chants reach the gods and goddesses.” This observation highlights the perceived intensification of spiritual experience through collective devotion, reflecting a broader process of religious adaptation that supports both continuity and innovation in the transmission of sacred traditions across cultural and national boundaries.

Carnatic music performances within Hindu temple settings fulfill multifaceted roles that transcend mere artistic expression. Researchers describe several purposes for Carnatic music performance in temple settings: "to show their presence to the deities," "to show their singing knowledge and talents to other devotees," "to commiserate with gods requesting their family's health and safety," "to preserve their native language and music," and "to transmit musical tradition to the next generation". Scholars (Eguchi, Terada, and Tallotte et al) have identified that such performances serve as acts of devotion directed toward deities, demonstrations of musical skill within the community, and heartfelt appeals for divine protection over family and health. Simultaneously, they function as powerful tools for preserving language and musical heritage while ensuring their transmission to future generations.

**Educational Centers: Nurturing the Next Generation**

One of the most vital roles Hindu temples play in promoting Carnatic music in the United States is functioning as educational hubs where traditional knowledge is passed on to younger generations. Many temples offer structured programs such as language classes, lessons on the Puranas, and vocal music instruction as part of their children’s weekend or “Sunday Sessions.”

The educational role of Hindu temples in the United States extends well beyond formal instruction. Through regular exposure to music during religious services, festivals, and communal rituals, children encounter music in its devotional context. Children begin to internalize musical traditions simply by being present during rituals and festivals where adults perform. As one parent in my study remarked, while children may not initially grasp the lyrical or devotional meanings of the songs, they naturally begin to learn

the melodies, rhythms, and language through observation and participation. By watching adults and joining in, young children come to understand how to behave and engage within the sacred setting. This immersive learning process fosters a deep cultural familiarity that later enhances formal musical education.

The pedagogical methodology also often differs from that in India, incorporating elements familiar to American-born students while preserving traditional content. Unlike the more rigid models found in India, teaching methods in the U.S. adapt to local realities—balancing cultural authenticity with flexibility. This includes scheduling lessons around school calendars, incorporating English notation or teaching aids, and framing Carnatic music in ways that resonate with bicultural identities through a hybrid educational model that is both rooted and responsive.

**Generational Dynamics: Tradition Meets Innovation**

The relationship between generations in temple-based Carnatic music communities reflects an ongoing balance between tradition and change. Elders often serve both as custodians and cultural bridges helping to carry forward the musical values and practices of earlier generations. At the same time, younger participants bring fresh perspectives shaped by growing up in the American environment, which adds new layers to the tradition.

Parents and children often relate to Carnatic music in different ways. For many parents, it carries emotional or spiritual meaning, tied to memories of life in India. In contrast, children raised in the U.S. may see music lessons as opportunities to gain skills, enhance their resumes, or connect with peers. This shift shows how young musicians are actively navigating their Indian and American identities—blending traditional culture with the values of their current surroundings. These generational interactions do not signal conflict, but rather create a space where cultural identity is continuously reshaped and redefined.

Despite differing motivations, many second-generation Indian Americans express pride in their heritage and a desire to keep traditional music alive. As (Eguchi, 2008) observed at a children's dance festival at the SV Temple, "Many said it was cool to be Indian, and they all enjoyed performing and listening to Indian music and dance. They also addressed their wish to return to India when they became older". This suggests that temple-based cultural programs help young people form a strong, positive connection to their Indian roots.

**Conclusion: Sacred Spaces as Cultural Laboratories**

From Flushing's Ganesha Temple to Portland's Balaji Temple, Hindu institutions in America have transcended their ritualistic origins to become laboratories of cultural preservation and innovation.

Hindu temples in the United States have emerged as sacred cosmopolitan spaces—sites where the divine intersects with the exilic, and where traditions are not only preserved but revitalized. Far beyond their role as places of worship, these temples have become vibrant cultural hubs that nurture music, language, ritual, and intergenerational continuity. In many ways, they preserve Indian traditions with a

zeal that now surpasses what is observed in the Indian homeland, maintaining and celebrating practices that have faded amid modernization and secularization. Their most enduring legacy lies not in stone carvings or sacred texts, but in the formation of a proud and adaptable community that interprets tradition as fluid, inclusive, and evolving within its contemporary setting. The story of Hindu temples and their role in sustaining Carnatic music in the United States is one of resilience, innovation, and deep cultural commitment. Through dedicated effort and thoughtful adaptation, these temple communities have created vibrant musical ecosystems that honor tradition while embracing their new context. In doing so, they ensure that the sacred sounds of Carnatic music will continue to resonate in American spiritual and cultural spaces for generations to come.

**Bibliography:**


- Eguchi, Y. (2008). Re-Creating "India" Through Musical and Ritual Performances: Music and Religion of Diasporic Indians in Pittsburgh. Pittsburgh: University of Pittsburgh.
- Hanson, R. S. (2001). Sri Maha Vallabha Ganapati Devasthanam of Flushing, NY. In T. Rukumani (Ed.), Hindu Diaspora Global Perspectives (pp. 349-367). New Delhi: Munshiram Manoharlal Publishers Pvt Ltd.
- Linda, M. (2001). Constructing Identity: Hindu Temple Production in the United States. In T. S. Rukmani (Ed.), Hindu Diaspora Global Perspectives (pp. 387-396). New Delhi: Munshiram Manoharlal Publishers Pvt. Ltd.
- Mazumdar, S., & Mazumdar, S. (2008, September 23). Religious Placemaking and Community Building in Diaspora. Environment and Behavior.
- Rayaprol, A. (1997). Negotiating Identities - Women In Indian Diaspora. Oxford University Press.
- Subramaniam, L. (2008). Culture and Consumption: Classical Music in Contemporary India and the Diaspora. Transforming Cultures eJournal, 3(1). doi:http://epress.lib.uts.edu.au/journals/TfC
- Tallotte, W. (2018, June 14). Improvisation as devotion: nāgasvaram music and ritual communication in Hindu temple festival processions. Ethnomusicology Forum, 27(1), 88-108.
- Vatsyayan, K. (1997). Bharata: The Natyashastra. Sahitya Academy.
- Yoshitaka, T. (2008, Fall). Temple Music Traditions in Hindu South India: Periya Melam and Its Performance Practice. Asian Music, 39(2), 108-151. doi:10.1353/amu.0.0001
- Younger, P. (2002). Playing host to deity: Festival religion in the South Indian tradition. Oxford University Press.


Vijaya Kusuma is the Founder-Director at Gamakam Foundation, 1066 Hoskins Lane, San Ramon, California, 94582 USA. She is a Carnatic Music teacher and has taught several hundred students in the San Francisco Bay area since 2001. She can be reached at vijaya@gamakam.org or vkhhnc@gmail.com

# "సంగీత క్షీరసాగర" మథనం - ఆనందమోహనం

– నారద



సంగీతానురక్తి వేరు–సంగీతాభ్యసనానురక్తి వేరు... సంగీత విద్యా పోషణ మరో 'వేరు'. ఈ మూడింటి కలయికగా 90వసంతాల నిత్యయవ్వనులు ఆనందమోహన్ ఓరుగంటి.


ఆరేళ్ళ బాల్యం నుండి సంగీతాధ్యయనం పట్ల అనురక్తి పెంచుకొని, సద్గురువు నాశ్రయించి–విద్యను పదిలపరచుకొని, ఆకాశవాణి నుండి కూడ వాణిని వినిపిస్తూ (తదుపరి కాలంలో లోకల్ ఆడిషన్ మెంబరు గా కూడా) సంగీతం నేర్చుకొనే వారికి వినిపించే అవకాశం 1966లో స్థాపించిన "త్యాగరాజ గానసభ" కల్పిస్తూ సేవలందించారు.

కాలం గడచిన నాళ్ళ లో విద్య నేర్పిన గురువులు కీర్తిశేషులు "సంగీత క్షీరసాగర"సార్థక నామధేయులు శ్రీ ఉప్పలపాటి అంకయ్య గారి పేరు చిరస్మరణీయంగా 'సంగీత క్షీరసాగరం' సంస్థను 2002లో మొదలిడి, ఎవరిని యాచించక, తను సంపాదించిన మొత్తం నుండే ఖర్చు చేస్తూ, (సంసార సాగరం ఈదుతూ), ఉద్యోగ విరమణానంతరం ఫించను సొమ్ములూ ఖర్చు చేస్తూ సంగీత విద్వాంసులను గుర్తించి, అవకాశం కల్పిస్తూ, పలు సభల వారికి పరిచయం చేస్తూ తాపత్రయం పడుతున్న రస పిపాసి... ఆనంద మోహన్....

ఈ నాటి గురు శిష్య సంబంధం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదంటోంది లోకం. కాని, ఆనందమోహనుడు గురుభక్తి కి నిదర్శనం.. గురువును చిరస్మరణీయుని చేశారు. అంకయ్య గారి కాలం సంగీతానికి స్వర్ణ యుగం. వారి కచేరీల పరంపర, ఖ్యాతి –ప్రజ్ఞ..ఇప్పటి వారెరుగరు. గంటల తరబడి వినిపించే వారి సంగీతం – క్షీరసాగరమే. అందుకే ఆ బిరుదు – ఈ పేరు. ఇలాంటి సేవ 131 ఏళ్ళుగా అందిస్తున్న కాకినాడ శ్రీరామసమాజ గణపతులలో ఎప్పుడో దశాబ్దాల క్రితం అంకయ్య గారి కచేరీ సందర్భంగా కార్యదర్శి కి వ్రాసిన ఉత్తరం ఈ శిష్యుని కళ్ళబడితే... గొంతు గాద్గదికమై కంటనీరు చిప్పిల్లి గురువును చూసిన భావనతో ఉప్పొంగిన సౌశీల్యం వారిది.

నిండు సంసారంలో మనుమలు, మునిమనుమల మధ్య, బంధు మిత్రుల మధ్య తొంభయ్యవ జన్మదిన వేడుకలు విశేషమై భాసించాయి. కళాకారునకు–సంస్థకు చక్కని బంధము ఉండాలి. ఈ రోజుల్లో కేవలం దుగ్ధ కొద్ది సభను నడపాలి తప్ప మరొకటి కాదు. స్వ ప్రయోజనాలను ఆశించే వారికి ఇది వర్తించదు... నాకు వారు అవకాశం ఇచ్చారు కాబట్టి నేను ఈ సభ వంకన వారికి అవకాశం ఇస్తాననే వ్యాపారం ఇక్కడ లేదు. ప్రతిభ వున్నవారిని పరిచయం చేయడమే! అటువంటి సేవలో తలపండిన ఆనందమోహనులు శతాధిక ఆయుష్షును పొంది తరించి తరింపజేయాలని వేడుకకు వచ్చిన వారందరూ కోరుకొన్నారు ఈ జూన్ ఒకటిన.

"గురుపాదుకా సేవా దురంధర"; "సంగీత విద్యా ప్రచారక"; కామకోటి ఆస్థాన విద్వాంసులు...ఇలా ఎన్నో అవార్డులందినా పేరు ముందు వ్రాసుకొన్నది లేదు. అదీ వారి వ్యక్తిత్వం.



# కర్ణాటక సంగీతం కుటుంబం నుండి ఒక పెద్ద తరం మహాకళాకారిణి మహాభినిష్క్రమణ



ఈరోజు(7/5/25)ఉదయం 7.50గంటలకి శ్రీమతి అరుంధతి సర్కార్ గారు, శ్రీ లలితా పరాభట్టారిక అమ్మవారి పాదాల చెంతకు చేరుకున్నారు. వీరు 1937 లో కడప లో జన్మించేరు. తండ్రి శ్రీ జూలూరు తిమ్మాజి రావు గారు,తల్లి శేషమ్మ గారు. వీరి భర్త శ్రీ B P R సర్కార్ గారు, మహా మనీషి. శ్రీమతి అరుంధతి సర్కార్ గారు లబ్దప్రతిష్టులైన మహా విద్వాంసులు. గాయనిగా, సంగీత విద్యావేత్తగా, అనేక సంగీత రూపకాలకు రూప శిల్పిగా, విశాల హృదయం గల గురువుగా చిరస్మరణీయులు.

వారితో మాది కుటుంబ అనుబంధం. తొలుతగా శ్రీ సింగరాజు సూర్యనారాయణ గారి వద్ద, తదుపరి శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు, శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు గారు, జస్టిస్ T L వెంకట్రామయ్యర్ గారు, శ్రీమతి డి.కె.పట్టమ్మాళ్ గార్ల వద్ద సంగీత విద్యా సముపార్జన చేసిన శ్రీమతి అరుంధతి గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. ఏకసంధాగ్రాహి. కీర్తనలన్నీ ఆవిడకి కంఠస్థం, కరతలామలకం.

యుక్త వయసులో కొద్ది కాలం ఆకాశవాణిలో Transmission Executive గా పనిచేసారు వీరు ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంలో మొదటి తరం 'Top grade' కళాకారిణి.

ఆకాశవాణిలో నా మొట్టమొదటి జాతీయ సంగీత కార్యక్రమం, వారి గాత్ర సంగీత కచేరీకి మృదంగ సహకారం. దేశవ్యాప్తంగా వారికి మృదంగ సహకారం అత్యధికంగా అందించిన అదృష్టం నాకు దక్కింది. ముత్తుస్వామి దీక్షితుల వారి కృతుల విషయంలో ఆవిడ 'Authority'. ఒక ప్రముఖ విద్వాంసులు అరుంధతి సర్కార్ గారిని 'Lady Deekshitar' అని సంభోదించేరు. 'బంగారు కామాక్షి' 'భావయామి ఈశ్వరం'. 'మంత్రాలయ మహాన్' 'పంచలింగ స్థల కీర్తనలు' మొదలగు సంగీత రూపకాలు, అనేక అపురూప కీర్తనల సమాహారమైన భక్తి రంజని కార్యక్రమాలు, 'పూర్వ పశ్చిమ సమ్మేళనం' వంటి వినూత్న జాతీయ సంగీత కార్యక్రమాలు వారు సంగీత ప్రపంచానికి అందించిన వెలకట్టలేని మణిపూసలు. ఆకాశవాణి, దూరదర్శన్ సంస్థల జాతీయ సంగీత కార్యక్రమాలు, ఆకాశవాణి సంగీత సమ్మేళనములలో విరివిగా పాల్గొన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీలో MA (సంగీతం) కోర్సు



రూపుదిద్దడానికి తోడ్పడ్డారు. ఎంతో మంది PhD scholars కి మార్గదర్శకత్వం వహించేరు. ప్రేమ పూర్వకమైన పలకరింపు, అందరి పట్ల సమాదరణ చూపిన మాతృమూర్తి శ్రీమతి అరుంధతి సర్కార్ గారు.

శ్రీచక్రోపాసన వారి నిత్యకృత్యం. జాతీయ, అంతర్జాతీయ స్థాయి బిరుదులు, సన్మాన సత్కారములు అందుకొని, ఏడున్నర దశాబ్దాల పైబడి సంగీతార్చన చేసిన శ్రీమతి అరుంధతి సర్కార్ గారు కారణ జన్మురాలు. నిరాడంబరులు. ధన్యజీవి. వారి గురించి ఎంత చెప్పినా తక్కువే. నాపై వారు చూపిన మాతృ వాత్సల్యానికి సదా కృతజ్ఞుడను. ఓం శాంతిః

**– వంకాయల వేంకటరమణ మూర్తి,** విశాఖపట్టణం

## అరవైనాలుగు కళలలో సంగీతం గొప్పది- ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ సరసి





ప్రఖ్యాత కార్టూనిస్ట్ హైదరాబాద్ కి చెందిన 'సరసి', అలాగే ప్రఖ్యాత మృదంగ, ఘట వాద్య విద్వాంసులు సరస్వతుల హనుమంత రావు విజయనగరం లో ఒక కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా శంకర మఠాన్ని, నవగ్రహ ఆలయాన్ని, గురజాడ స్వగృహాన్ని, రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీని వారు సందర్శించడం జరిగింది. మొదటి సారి విజయనగరం రావడం చాలా ఆనందాన్నిచ్చింది అన్నారు. సందర్భోచితంగా కార్టూన్లు వేయడం ముఖ్యంగా సంగీతానికి సంబంధించినవి వేయడం సంతోషంగా ఉంటుందన్నారు. 64 కళలలో సంగీతం గొప్పదని దానికి పూర్వజన్మ సుకృతం ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. గురజాడ వారి స్వగృహ సందర్శనం జన్మ చరితార్థమయ్యిందనారు. అలాగే రోటరీ క్లబ్ ద్వారా నడుపబడుతున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీని సందర్శించారు. అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి విద్వాంసులను సత్కరించారు. సిబ్బంది మహేశ్వరరావు, మురళీకృష్ణ కూడా పాల్గొన్నారు.

**– డాక్టర్ మండపాక రవి**





**9.5.2025 రాత్రి దేవరపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం లో జరిగిన విదుషి శ్రీమతి కేశిరాజు శారద సంగీత కార్యక్రమం.**

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## 'లాలిత్యం' - విదుషి భాస్కర లలిత గారికి సంగీత నీరాజనం







హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ లో ఆదివారం 23 మార్చ్ 2025 న 'లాలిత్యం' అను శీర్షికన 'హైదరాబాద్ సోదరీమణుల'లో ఒకరైన కుమారి భాస్కర లలిత గారికి సంగీత నీరాజనం అత్యంత హృద్యంగా జరిగినది. ప్రముఖ సంగీత విద్వాంసులు అయ్యగారి శ్యామసుందర్ గారు జయలక్ష్మి గారు, నీతా చంద్రశేఖర్ గారు, ఉమాదేవి గారు మరియు స్థానిక ప్రముఖ సంగీత సభల కార్యవర్గ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

'లాలిత్యం'కార్యక్రమంవారిశిష్యబృందంయొక్క లఘుకచ్చేరి తో ప్రారంభమైంది. వారికి సహకారం అందించినవారు వయోలిన్ పై శ్రీ కోలంక సాయి గారు మరియు మృదంగం పై శ్రీ కె.శ్యామ్ కుమార్ గారు. వీరు కామాక్షీ కరుణాకటాక్షి అను ఫరజ్ రాగ గీతం, దేవమనోహరి రాగం లో జి.న్. బాలసుబ్రహ్మణ్యం గారి కృతి శంకరమహాదేవమనోహరి, కోకిలప్రియ రాగంలో శ్రీ త్యాగరాజ కృతి దాశరథే దయాశరథే, బృందావనసారంగ రాగం లో స్వామినాథేన సంరక్షితోహం అను ముత్తుస్వామి దీక్షితార్ వారి కృతి, రీతిగౌళ రాగం లో నీలోత్పలనాయికే అను ముత్తుస్వామి దీక్షితార్ కృతి రూపక తాళం లో, తదుపరి కళ్యాణి రాగం లో నీసరిసాటి వేల్పులెవరమ్మ అను తంజావూర్ పొన్నైపిళ్లై రచన ఆలపించి, మాండ్ రాగం లోని లాల్గుడి జయరామన్ గారి తిల్లాన తో తమ గురువుగారైన లలిత గారి పాదపద్మాలకు సంగీత పుష్పాంజలిని అర్పించిన హైదరాబాద్ సోదరీమణుల శిష్యులు శ్రీమతి పేరి పద్మ, శ్రీమతి హేమవతి హోసూర్, శ్రీమతి శారదా రామకృష్ణారావు, శ్రీమతి శారదా జనస్వామి, శ్రీమతి పద్మజ చిలకలపూడి, శ్రీమతి ప్రసన్న సుసర్ల. వీరికి వయోలిన్ మరియు మృదంగం పై శ్రీ కోలంక సాయి గారు మరియు శ్రీ కె. శ్యామ్ కుమార్ గారు అద్భుతంగా సహకరించారు.

తరువాత లలిత గారి సోదరీమణులచే జ్యోతిప్రజ్వలన కార్యక్రమం జరిగింది. వారి

కుటుంబ సభ్యులలో ఒకరైన చి|| సి.హెచ్. పవన్, తన పెద్దమ్మగారైన లలిత గారి గురించి తన సాన్నిహిత్యాన్ని, లలిత గారి గొప్ప వ్యక్తిత్వాన్ని, వారి పెద్దమనసుని కొనియాడారు.

తదుపరి 'సంగీత కళాసాగర', 'వైణిక చక్రవర్తి' బిరుదాంకితులు శ్రీ డి. శ్రీనివాస్ తమ వీణా వాద్య కచ్చేరితో అందరినీ మంత్రముగ్ధుల్ని గావించారు. వారికి వయోలిన్ పై కుమారి వి.ఎస్.పి. గాయత్రి శివాని, మృదంగం పై శ్రీ సి.హెచ్. రామకృష్ణ, ఘటం పై శ్రీ ఎం. చంద్రకాంత్ అత్యద్భుతంగా సహకరించారు. వారు ప్రప్రథమంగా శహన రాగంలోని తిరువత్తియూర్ త్యాగైయర్ తానవర్ణం తో వీనులవిందు చేశారు. తదుపరి గౌళ రాగంలో చిరు ఆలాపన చేసి మిశ్రచాపు తాళం లో ముత్తుస్వామి దీక్షితార్ కృతి శ్రీమహాగణపతిరవతుమాం స్వరకల్పనతో వారి వీణావాద్య నైపుణ్యానికి ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. తదుపరి అభోగి రాగంలో అద్భుతమైన ఆలాపన స్వరకల్పన తో సభాపతిక్కు వేరుదైవం అను గోపాలకృష్ణభారతి కృతి, ప్రధానాంశం గా వాచస్పతి రాగం లో ఆలాపన చేసి త్యాగరాజ స్వామి వారి కృతి కంటజూడుమి వాయించి, వీణ – వయొలిన్ మధ్య స్వరకల్పన రస రమ్యమైన సంవాదం రక్తికట్టించింది. తదుపరి కచేరీ లో ప్రత్యేకాంశంగా – "లలితే – ప్రియలలితే – హరిప్రియలలితే – సంగీతలోలే" అను రాగం తానం పల్లవి ని శ్రీ డి.శ్రీనివాస్ గారు "లలిత" రాగం లో స్వీయరచన చేసి స్వరపరిచి విదుషి లలిత గారి యందు తమ ఆత్మీయతను చాటుకున్నారు. వీరి పల్లవి కి లలితగారే

స్వయంగా విని ఆశీర్వదించి ఉంటారు అనటం అతిశయోక్తి కాదు. పుష్పకవిమానం లో స్వరమండలం లో విహరింపజేశారు అని మహీధర సీతారామ శర్మ గారు కొనియాడారు. వీరి కచేరీ ఆద్యంతం రసభరితమే కాక వీణానాద వైశిష్ట్యం వీరి ప్రావీణ్యం, నైపుణ్యం వర్ధమాన వైణికులకి, గాయకులకి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వీరికి వాద్యసహకారం అందించిన కుమారి వి.ఎస్.పి. గాయత్రి శివాని – వయొలిన్ పై, అద్భుతమైన తన్యావర్తనం తో శ్రీ సి.హెచ్. రామకృష్ణ గారు మృదంగం పై, శ్రీ ఎం. చంద్రకాంత్ గారు ఘటం పై కచేరీ ని పతాక స్థాయికి చేర్చి ప్రేక్షకులను తన్మయులని చేశారు. తదుపరి కాపి రాగం లోని పురందరదాసు కీర్తన జగదోద్ధారణ తో భావోద్వేగభరితులని గావించి, చివరగా బృందావని రాగం లోని శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి తిల్లాన మరియు సౌరాష్ట్ర రాగం లోని మంగళం తో పరవశింపజేశారు. విద్వాంసులని సత్కరించిన పిమ్మట, అందరికీ విందు ఏర్పాటు చేశారు.

భాస్కర లలిత గారికి ఆద్యంతం రసభరితమైన సంగీత నీరాజనాన్ని అర్పించి ఆనందడోలికలూగించారు.

## శ్రీ గురజాడ మధుసూదనరావు పదవీ విరమణ



టి.టి.డి ఆస్థాన గాయకులు విద్వాన్ శ్రీ మధుసూదనరావు 30.4.2025 న పదవీ విరమణ చేశారు. శిష్య ప్రశిష్యులు సమకాలికులు,సహవిద్వాంసులు వారిని ఈ సందర్భంగా సన్మానించారు.వేల సంఖ్యలో వారు అన్నమయ్య సంకీర్తనా కార్యక్రమాలు భూమి నలుమూలలా చేశారు. ప్రముఖ విద్వాంసులు శ్రీ కె.వి.బ్రహ్మానందం ముఖ్య అతిథి గా విచ్చేసి శుభాశీస్సులు అందించారు. స్పెషల్ డైరెక్టర్ డా.మేడసాని మోహన్ గారు అధ్యక్షత వహించారు.

## సంగీత జగద్గురు సేవాసమితి, తెనాలి



ఆదిశంకరుల జయంతి సందర్భంగా ఆర్.పానకాల లక్ష్మీనరసింహరావు భక్తి సంగీత కార్యక్రమం. జి.ఆంజనేయశాస్త్రి–కె.వి.రామకృష్ణ సహకారాలు.

## సాంప్రదాయబద్ధంగా శ్యామశాస్త్రి 263 వ జయంతి

ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో మఠం వీధి శంకర మఠం ముఖమండపం నందు మంగళవారం సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్యామశాస్త్రుల వారి 263వ జయంతి సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిగింది. స్థానిక సంగీత విద్వాంసులు వివిధ శ్యామశాస్త్రి కృతులతో గానం చేశారు భైరవి రాగంలో కామాక్షి స్వర జతి గోష్టి గానంలో ఆలపించారు. ఓలేటి శైలజ ఆనందభైరవి రాగంలో హిమాచల తనయ కృతి, మండపాక పద్మావతి శారద కల్గడి రాగంలో పార్వతినినునే, డాక్టర్ పద్మప్రియ, నిరుపమ సావేరి రాగంలో శంకరి శంకురు,రామ్లాల్ బాబా కామాక్షి శ్లోకాన్ని, మంగతాయారు కల్యాణి రాగంలో హేమాద్రి సుతే, భాగవతుల వంశీకృష్ణ వీణ పై మరివేరే దిక్కెవరమ్మా అనే కృతిని, మహేశ్వర రావు ఆహిరి రాగంలో మాయమ్మా, చివరగా డాక్టర్ మండపాక రవి నీలాంబరి రాగంలో బ్రోవవమ్మా బంగారు బొమ్మ అనే కృతిని ఆలపించి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా ప్రముఖ వేణుగాన విద్వాంసులు మోదేకుర్తి వెంకట కామేశ్వర రావు వయొలిన్ పైన కూడా సహకారం అందించారు. ఇవటూరి మెహెర్లత,భానుమతి, కొత్తపల్లి సుబ్బారావు, గంధం సుజాత, జయంతి కామేశ్వరి, సోమేశ్వర రావు, గండికోట కుటుంబరావు తదితరులు హాజరయ్యారు. మఠం తరఫున ప్రధాన అర్చకులు పాకాల సూర్యనారాయణ శర్మ పూజాది కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేసారు.. ....

**డాక్టర్ మండపాక రవి**
కార్యదర్శి, FFA, విజయనగరం, 9440114618

# హ్యూస్టన్ తెలుగుసాంస్కృతిక సమితి-వాగ్గేయకారోత్సవం






హ్యూస్టన్ తెలుగుసాంస్కృతిక సమితి సంస్థ ఆధ్వర్యాన మే నెల 18వ తేదీన అమెరిక హ్యూస్టన్ శారదాంబ దేవాలయ సభా ప్రాంగణంలో ఉదయం నుండి రాత్రి వరకు భక్తి శ్రద్ధ లతో మనవారు స్వరార్చన చేశారు.మొదటగ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో తెలుగు సాంస్కృతిక సంఘ అధ్యక్షులు శ్రీ శ్రీకాంతరెడ్డి ,శ్రీ మల్లిక్ పుచ్చా,డా.నరసింహం దశిక,శ్రీమతి భారతి దశిక,శ్రీమతి శ్రీదేవి జోశ్యుల పాల్గొన్నారు.అటుపిమ్మట శ్రీమతి జోశ్యుల శ్రీదేవి మరియు శిష్య బృందం మొదటగా గోష్టిగానం తో స్వరార్చన చేశారు. ఉదయం 11గంటలనుండి స్థానిక సంగీత గురువులు వారి శిష్యులు వైయక్తికంగా, బృందాలుగా పలు వాగ్గేయకారుల రచనలు వినిపించారు. అనంతరం శ్రీ మురళి లంకా వారి శిష్య బృందం నాట్య ప్రదర్శన,చివరగా కుమారి దర్భా శ్రీరంజని గాత్ర సంగీత సభ ప్రతిభావంతంగా జరిగింది. విశేషమైన సంఖ్యలో భారతీయులు ఇందు పాల్గొన్నారు. అందరికీ ప్రసాద వితరణ జరిగింది. స్వర భారతి, భారతీయ వాహిని సంస్థలు ప్రాయోజితాన్ని సమకూర్చాయి.











**హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి–తెలుగు బడి ఆధ్వర్యంలో మే 17న తెలుగు బడి వార్షికోత్సవం స్ప్రెగు మిడిల్ స్కూల్ సభా మండపంలో జరిగింది. వందల సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తాము నేర్చుకొన్న పాటలు, తెలుగు పద్యాలు హాయిగా వినిపించి అలరించారు. తెలుగు సమితి నిర్వాహకులు శ్రీ శ్రీకాంతరెడ్డి, ఇతర సభ్యులు, మరియు తెలుగు బడి నిర్వాహకులు శ్రీ శశాంక్ చుక్కపల్లి, శ్రీమతి అనూష కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.**

## శ్రీ సీతేశ్వర స్వామి దేవస్థానం, పెనుగుదురు-కాకినాడ లో సంగీతం.

కాకినాడ సమీపంలోని పెనుగుదురు గ్రామం లోని ఈ ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాలలో భాగంగా 7.6.25 న ప్రముఖ వేణుగాన విద్వాంసులు, ఫ్లూట్ రమణి గారి శిష్యులు శ్రీ బి.వి.ఎస్. శర్మ వేణుగానానికి శ్రీ హెచ్.రామచరణ్, శ్రీ ఎమ్.ఏడుకొండలు వాద్య సహకారం అందించారు. వారి శిష్య బృందం కూడా వేణుగానం వినిపించారు. 8.6.25 నశరణ్య ఫైన్ ఆర్ట్స్ సంగీత పాఠశాల నాట్య విద్యార్థుల నృత్యం నాట్యగురువు శ్రీ బి.మల్లికార్జునరావు నేతృత్వంలో ముచ్చటగా జరిగింది. 9.6.25 శ్రీ వి.సత్యనారాయణ బృందం–తాడేపల్లిగూడెం వారి బుర్రకథ జరిగింది.













# గాయత్రి మహిళా సంగీత సన్మండలి - గుంటూరు







స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజస్వామి కళా వేదిక వద్ద గాయిత్రి మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో సంగీత జగద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 258వ జయంతి, శ్రీ శ్యామ శాస్త్రి వారి 263వ జయంతి మహోత్సవం జరిగింది. తొలుత శ్రీమతి డి. అదిత్యవాణి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా డా. బి. చంద్రశేఖర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక విద్వాంసులచే శ్రీ త్యాగరాజు విరచిత పంచరత్న కృతుల గోష్టి గానం జరిగింది.

అనంతరం శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది. విదుషి అదితి బి. ప్రహ్లాద బెంగుళూరు కచేరీ చేసారు. మొదటగా శ్రీరంజని రాగంలో బ్రోచేవారెవరె త్యాగరాజ స్వామి రచన, ఆనందభైరవిలో హిమాచలనిలయ శ్యామశాస్త్రి రచన, జగన్మోహిని రాగంలో శోభిల్లు సప్తస్వర త్యాగరాజ రచన, వరాళిలో ఏటిజన్మమిదిరా త్యాగరాజ రచన, శంకరాభరణంలో సరోజదళనేత్రి శ్యామశాస్త్రి కృతిని ప్రధానంశంగా తీసుకొని రాగం, నెరవలు, స్వరకల్పనతో అద్భుతంగా సాగింది కచేరి. వైలిన్ పై ఏ. కామాక్షి, మృదంగంపై కుందుర్తి అరవింద్ ఎంతో చక్కగా సహకార వాయిద్యం అందించారు.




కార్యక్రమాన్ని కీ.శే. తూబాటి వెంకటాచలం కుటుంబ సభ్యులు, కీ.శే. కాకుమాను సుబ్బారావు కుటుంబ సభ్యులు, డా. డి. చంద్రశేఖర రెడ్డి సమర్పించారు. కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, వైస్ ప్రెసిడెంట్స్ మాధవపెద్ది మీనాక్షి, లలితాదేవి, డా. రాజరాజేశ్వరి, కార్యదర్శి మంగాదేవి పర్యవేక్షించారు.

**– మాధవపెద్ది మీనాక్షి**






# భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి 258 వ జయంతి





రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ మరియు ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం సంయుక్త నిర్వహణలో కొత్తగ్రహారంలో గల మ్యూజిక్ అకాడమీ నందు సంగీత త్రిమూర్తులలో ఒకరైన సద్గురు త్యాగరాజ స్వామి వారి 258వ జయంతి అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కి చెందిన మోహన్ కుమార్ విచ్చేసి త్యాగరాజ ఘనరాగ పంచరత్న కృతుల గానాన్ని స్థానిక సంగీత విద్వాంసులతో కలిసి ప్రాతినిధ్యం వహించి పాడారు. ఇందులో డాక్టర్ కె.ఎ.పద్మప్రియ, పద్మావతీశారద, కొత్తపల్లి సుబ్బారావు, గంధం సుజాత, మహేశ్వర రావు తదితరులు గానం చేయగా కాందూరి వేదవల్లి మంగతాయారు వీణపై, భానుహర్ష వయొలిన్ పై సహకరించగా, ప్రముఖ వేణుగాన విద్వాంసులు మోదేకుర్తి వెంకట కామేశ్వర రావు వేణువు పై అకాడమీ ప్రిన్సిపాల్ మరియు ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, మరియు ప్రముఖ మృదంగ విద్వాంసుడు అయిన డాక్టర్ మండపాక రవి మృదంగం పై సహకరించారు. ముందుగా ఎఫ్.ఎఫ్.ఎ అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు జయంతి ఉత్సవాన్ని ప్రారంభించి అందరికీ స్వాగతం పలికారు. ఆరవిల్లి విశ్వనాథం, యామిజాల ప్రభు సన్యాసిరావు, కె.గోపీకృష్ణ స్వామి, అసోసియేషన్ సభ్యులు అకాడమీ సభ్యులు విద్యార్థులు, సంగీతాభిమానులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మోహన్ కుమార్ ని సత్కరించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది....

**– డాక్టర్ మండపాక రవి**




**సంగీతనృత్యవిభాగం, ఆంధ్రాయూనివర్శిటి, ఆధ్వర్యంలో ఏప్రియల్ 23, 24 తేదీలలో సోదాహరణ ప్రసంగం కార్యక్రమంలో పాల్గొన్న మృదంగ విద్వాంసులు శ్రీ గుంటుక వెంకటరావు, విశాఖ.**


# 152వ నెలవారీ శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమం - సద్గురు సన్నిధి, రాజమహేంద్రవరం.






శ్రీ త్యాగరాజ నారాయణదాస సేవా సమితి ప్రాంగణం వేదికగా తేదీ. 04-05-2025 ఆదివారం సాయంత్రం 6గం.నుండీ రాత్రి 9.30.ని.వరకూ జరిగింది.

తొలి తెలుగు వాగ్గేకారుడు, పదకవితా పితామహుడు, సంకీర్తనాచార్యుడు,శ్రీమాన్‌శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 617వ జయంతి సందర్భముగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి "అన్నమాచార్య ప్రాజెక్ట్" (తిరుపతి) విద్వాంసులచే కార్యక్రమములు గాత్ర సంగీత సభ శ్రీ K. వెంకటేశ్వర్లు (తిరుపతి) "అన్నమాచార్య విరచిత సంకీర్తన" గానం. శ్రీ G. ఉదయ్ కుమార్ (తిరుపతి) వైలిన్ శ్రీ పున్నమరాజు మురళీకృష్ణ (తిరుపతి) మృదంగం. హరికథాగానం (రాత్రి 8గం.నుండీ 9.30వరకూ) శ్రీ Y.రమేష్ బాబు భాగవతార్ (కడప) "అన్నమాచార్య జీవిత చరిత్ర". హరికథ. శ్రీ G. ఉదయ్ కుమార్ (తిరుపతి) వైలిన్ శ్రీ PNV మురళీకృష్ణ (తిరుపతి) మృదంగం.




హెచ్.సి.ఎల్ ప్రాయోజిత కార్యక్రమాలలో భాగంగా మదరాసు మ్యూజిక్ అకాడమీ, చెన్నై లో సర్వేపల్లి సోదరీమణుల గాత్రయుగళ కచేరి. ఎమ్.మీనాక్షి దేవ్-వైలిన్; చి॥సాయికేశవ సబేశన్ మృదంగం.





24.5.2025 శనివారం రాజమండ్రి వల్లభగణపతి దేవాలయంలో శ్రీ శిష్టు మధుసూదన్ గాత్ర కచేరి. శ్రీ పి.గణపతిరావు వైలిన్; శ్రీ వి.కామేశ్వరరావు మృదంగం. కళాకారులను సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు.

# విజయనగరంలో భక్తిశ్రద్ధలతో అన్నమయ్య 617వ జయంతి





ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం మరియు రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కొత్తపేట మండపం దరి బుక్కా వీధిలో గల ఆర్యసోమయాజుల కాశీపతిరావు స్మారక భవనంలో సోమవారం సాయంత్రం పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల 617వ జయంతి అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. కార్యదర్శి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంగీత విద్వాంసులు డాక్టర్ కె.ఎ .పద్మప్రియ, మోహన్ కుమార్, రాధాకుమారి, మెహెర్లత, నాగేంద్రప్రసాద్, కామేశ్వర రావు, రామచరణ్, సుధాకర్ మహేశ్వర రావు, మంగతాయారు, ఇవటూరి శారద



తదితరులు సప్తగిరి సంకీర్తనల గోష్టి గానంలో పాల్గొన్నారు, తర్వాత మండపాక పద్మావతి శారద, ఇవటూరి శారద లచే కీర్తనల కచేరి జరిగింది. అనంతరం ఇటీవల అంతర్జాలంలో నిర్వహించిన అన్నమయ్య కీర్తనల పోటీల విజేతలను ప్రకటించారు సుమారు 223 మంది ప్రపంచ వ్యాప్తంగా పాల్గొన్నారు, పోటీలలో పాల్గొన్న న్యాయనిర్ణేతలకు సత్కార కార్యక్రమం అధ్యక్షులు ధవళ సర్వేశ్వర రావు, రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, యామిజాల ప్రభు సన్యాసిరావు ఆలవిల్లి విశ్వనాథం తదితరుల చేతులమీదుగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని మహారాజా కళాశాల పూర్వాధ్యక్షులు డాక్టర్ అయ్యగారి రాఘవరావు సమర్పించారు.

**– డాక్టర్ మండపాక రవి**
కార్యదర్శి, FFA మరియు ప్రిన్సిపాల్
రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ
విజయనగరం 9440114618



**తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ఉత్సవం, విజయవాడ లో 14.5.25న శ్రీ కె.వి. బ్రహ్మానందం స్వరార్చన. పాలపర్తి నాగేశ్వరరావు, కె.ఆదినారాయణ శర్మగారల సహకారం.**

# భారతీయ కళాసమితి, హైదరాబాద్ 24 వ వాగ్గేయకార సంగీతోత్సవం మరియు త్యాగరాజ జయంతి దృశ్యమాలిక

**27 ఏప్రిల్ నుండి 4 మే 2025 వరకు**
































258TH
JAYANTI CELEBRATIONS OF
SADGURU SRI TYAGARAJA SWAMY &
24TH
ANNUAL VAGGEYAKARA
MUSIC FESTIVAL
LIC


SADGURU SRI TYAGARAJA SWAMY &
24TH
LIC


SADGURU SRI TYAGARAJA SWAMY &
24TH
LIC


JAYANTI CELEBRATIONS OF
SADGURU SRI TYAGARAJA SWAMY &
24TH


JAYANTI CELEBRATIONS OF
SADGURU SRI TYAGARAJA SWAMY &
24TH


JAYANTI CELEBRATIONS OF
MUSIC FESTIVAL






258TH
LIC



















**అన్నమయ్య జయంతి, విజయవాడలో**
**శ్రీమతి ఎన్.సి.శ్రీదేవి పాల్గొన్నారు.**

**శ్రీ విజయ త్యాగరాజ సంగీత సభ.**
**శ్రీ శంకరమఠం, విశాఖపట్నం**




**27-05-2005 సాయంత్రం 6.30 కు శంకరమఠం,**
**ద్వారకానగర్, వయొలిన్ సంగీత సభ**
**వాయిలీనం : శివతేజ మల్లాజోశ్యుల**
**మృదంగం : శ్యామ కృష్ణ మల్లాజోశ్యుల**

# సంగమేశ్వర సంగీత సమాఖ్య,పిఠాపురం ఆధ్వర్యంలో 12.5.25న అన్నమాచార్య ఉత్సవం.











కాకినాడ జిల్లా పిఠాపురంలోని తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో తాళ్ళపాక అన్నమాచార్యుల జయంతి మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అన్నమాచార్యుల కీర్తనలను ఆకొండి వెంకట్రావు, వారి శిష్య బృందం, శ్రీమతి వింజమూరి గాయత్రి, వారి శిష్య బృందం, పరకాల సుబ్బరాయ శర్మ, వారి శిష్య బృందం గానం చేసి మైమరపించారు. సుమారు ఏభై మంది కళాకారులు స్వామివారికి స్వరార్చన చేశారు. వయోలిన్పై పురాణం గణపతి రావు (రాజమండ్రి), మృదంగంపై గట్టి కృష్ణ కాంత్ పిఠాపురం (దుబాయ్) చక్కటి సహకారాన్ని అందించారు. గట్టి శ్రీ కృష్ణదేవరాయలు, బాదం సూర్యప్రకాశరావు దంపతులు, వెన్నపు చక్రధార రావు, కొండేపూడి శంకర్రావు, సిసిఆర్టి ప్రసాద్, తటవర్తి సుబ్బారావు, శ్రీ పాద లక్ష్మణరావు, నరసింహాచార్యులు తదితర సంగీత ప్రియులు హాజరయ్యారు.



# అన్నమాచార్య సంకీర్తనల పోటీలలోవిజేతలు - రాజమహేంద్రవరం







ది. 11-05-2025 అనగా ఆదివారం నాడు ఉదయం నుండీ మధ్యాహ్నం వరకు జరిగిన offline పోటీలలో

సబ్ జూనియర్స్ కేటగిరి లో చి. K. అక్షర 75% మార్క్ లతో 3rd prize ను గెలుచుకోగా, మిగిలిన అభ్యర్థులు అందరికీ 60% లోపునే మార్క్స వచ్చినవి.

జూనియర్స్ కేటగిరిలో అభ్యర్థులు ఎవరూ రాలేదు

సబ్ సీనియర్స్ కేటగిరిలో...శ్రీమతి N.నర్తన 86% మార్క్ లతో 2nd prize ను గెలుచుకున్నారు. ఇదే విభాగంలో కుమారి Ch. హాసిని 69% మార్క్ లతో కన్సలేషన్ బహుమతి గెలుచుకున్నారు. మిగిలిన అభ్యర్థులు అందరికి 60% లోపునే మార్క్స వచ్చినవి.

సీనియర్స్ కేటగిరి లో... శ్రీమతి M. శ్రీదేవి 65% మార్క్ లతో కన్సలేషన్ prize గెలుచుకున్నారు. మిగిలిన అభ్యర్థులు అందరికీ 60%లోపునే వచ్చినవి.

Offline పోటీలలో కూడా ఏ ఒక్క కేటగిరి లోనూ ఏ ఒక్క అభ్యర్థి కీ 90% కి పైగా మార్క్ లు రాలేదు కావునా ఏ విభాగము లోనూ ఎవరికీ 1st prize రాలేదు.

# విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖపట్నం




విశాఖ మ్యూజిక్ అకాడెమి తన నెలవారీ సంగీతసభలలో భాగంగా ఏప్రియల్ నెలలో ఎప్పటిలాగే "నాదసుధాతరంగిణి" సంస్థ సహకారంతో శ్రీరామనవమి రోజున అనగా 06-04-25న శ్రీరామచంద్ర ప్రభువుకు నీరాజనంగా శ్రీరామసౌందర్య వైభవం అనే శీర్షికతో ఒక ప్రత్యేక సంగీతసభను నిర్వహించింది. స్థానిక కళాభారతి ఆడిటోరియంలో జరిగిన ఈ భక్తిరసభరితమైన కార్యక్రమంలో సంగీతప్రియులు రామభక్తులు అధికసంఖ్యలో పాల్గొని చివరలో ప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమం జయప్రదం గావించారు. పుంసాం మోహనరూపాయ అనేమాట శ్రీరామచంద్రునికి విశేషణంగా ప్రయోగించడం మనకు తెలుసు. ఆ సౌందర్యవైభవాన్ని రామభక్తుడైన త్యాగరాజస్వామి వివిధ రచనలలో వర్ణించిన తీరును ఆధారంగా ఆ సాహిత్యాన్ని ఎన్నుకొని శ్రీ వడుగూరు మూర్తి గారు రూపొందించిన వ్యాఖ్యానంతో పాటుగా ప్రఖ్యాత గాత్రవిద్వాంసులు శ్రీ ప్రాతా కృష్ణమూర్తి గారందించిన గాత్రసభ ఆద్యంతం రసవత్తరంగా శ్రీరామసౌందర్య దర్శనం చేయిస్తూ శ్రోతలను రంజింపజేసింది.

కార్యక్రమం బ్రహ్మశ్రీ పుల్లేపు సాయికృష్ణశర్మగారు సకుటుంబంగా వేంచేసియున్న రామచంద్రస్వామికి ధూపదీప నైవేద్యాలతో అర్చన గావించిన అనంతరం శ్రీ మంథా జ్వాలా ప్రసాద్ గారి దాశరథీ శతకపద్యపఠన పూర్వకంగా జరిగిన కళాకారుల పరిచయంతో ఆరంభమైంది. తరువాత అధ్యక్షులు శ్రీ కే.వి. రామమూర్తి గారు కళాకారులను ఫలప్రదానంతో సత్కరించగా, శ్రీ ప్రాతా కృష్ణమూర్తి యింతటి సదవకాశాన్ని తనకు కల్పించినందులకు అకాడమీకి, చక్కని వ్యాఖ్యానాన్ని సందర్భోచితంగా అందించిన వడుగూరు మూర్తి గారికి ధన్యవాదాలు తెలిపారు. సంప్రదాయబద్ధంగా వర్ణంతో ఆరంభించి సూర్యకాంతం రాగంలో "ముద్దుమోము", మధ్యమావతి రాగంలో "అలకలల్లలాడగగని", దర్బారు రాగంలో "ముందు వెనుక", కీర్తనలను, త్యాగరాజస్వామి రామసౌందర్యవర్ణన చేసినవిధాన్ని వివరిస్తూ, గానంచేసి శ్రోతలను ఆనందింపజేశారు. తరువాత పంతువరాళి రాగాలాపన, స్వరకల్పనలతో కృష్ణమూర్తి "సుందరతరదేహం" కీర్తనతో ముందుకుసాగారు. అఠాణా రాగంలో "బాలకనకమయచేల", కన్నడగౌళ రాగంలో "సొగసు చూడతరమా" కీర్తనలను భక్తిభావంతో గానంచేస్తూ శ్రీరామ సౌందర్య విశేషాలను శ్రీ వడుగూరు మూర్తి గారి వ్యాఖ్యానం జోడించి తెలియజేశారు. ముఖ్యాంశంగా సందర్భోచితమైన మోహన రాగంలో "నను పాలింప" కృతిని భక్తిరసభరితంగా గానం చేసి, మంగళంతో సభను సుసంపన్నం చేసారు. వీరిగానానికి వాయులీనంపై శ్రీ హెచ్.రామ్ చరణ్, మృదంగంపై డా.మండపాక రవి, మోర్సింగ్ పై శ్రీ జి. వేంకటేశ్ గారలు సహకరించి తమతమ వాద్యప్రతిభను తెలియజేస్తూ సభను రక్తికట్టించారు. లయవిభాగంలో మృదంగ-మోర్సింగ్ విద్వాంసుల లయవిన్యాసం రసజ్ఞులకు వీనులవిందొసగింది. డా. పేరాల బాలమురళీకృష్ణ గారి సభాసమీక్ష అనంతరం, ప్రసాదాన్ని స్వీకరించి అందరూ శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు అయ్యారు. సభానిర్వహణలో అకాడమీ కార్యదర్శి శ్రీ వీరఘంట చంద్రశేఖర్, సహకార్యదర్శులు శ్రీయుతులు భుజంగరావు, జ్వాలా ప్రసాద్, కోశాధికారి శ్రీ దుర్గాప్రసాద్ తదితరులు పాలుపంచుకొని శ్రీరామనవమి నాడు ఒక వైవిధ్యమైన కార్యక్రమం అందించిన తృప్తిని పొందారు.

**వియస్సెన్మూర్తి,** విశాఖ మ్యూజిక్ అకాడెమి.

# సంగీత, సాహిత్య విశిష్ట వ్యాస సంపుటి ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మరువం చర్చావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రఖ్యాత వయోలిన్ కళాకారుడు, సంగీత విద్వాంసులు, విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల పూర్వ అధ్యక్షుడు శ్రీద్వారం దుర్గాప్రసాద రావు రచించిన 'జీవాళి' సంగీత, సాహిత్య, జీవన అనుభవాల విశిష్ట వ్యాస సంపుటి ఆవిష్కరణ, ఆత్మీయ సంభాషణ కార్యక్రమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా విఖ్యాత వైణికులు అయ్యగారి శ్యామసుందరం, సంగీత ఆచార్యులు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాధా సారంగపాణి, నిడగంటి కృష్ణబాబు, లలిత సంగీతప్రయోక్త శ్రీ కలగా కృష్ణమోహన్, శ్రీ ద్వారం సత్యనారాయణ రావు తదితరులు విచ్చేసి జ్యోతిప్రజ్వలనం చేసి పలువురు సంగీత గురువులకు శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు గొప్ప వయోలిన్ సంగీత విద్వాంసుడే కాక గొప్ప సాహితీ వేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరువం చర్చావేదిక నిర్వాహకులు సుమన స్పతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంస్మరణ



**శ్రీమతి వారణాసి వాణి (1947-2025)**

**గాయని, ప్రోత్సాహకురాలు, పోషకురాలు - స్వర్గీయ వారణాసి భాస్కరరావు ధర్మపత్ని....13.5.2025 న పరమపదంచేరారు.**

**'గానకళ' వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నది.**

# శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము, గుంటూరు.






శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘము, గుంటూరు. వారు సమర్పించిన నెలవారీ కార్యక్రమాలలో భాగంగా 25 మే నెల ఆదివారం లక్ష్మీపురము నందలి శ్రీ త్యాగరాజ కళావేదిక పై స్థలదాత కీర్తి శేషులు "కుమారి జమ్ములమడక బాలత్రిపురసుందరి" సంస్మరణలో శ్రీ నండూరి నాగేశ్వర శర్మ (విజయవాడ) గాత్ర కచేరికి శ్రీ పాలపర్తి నాగేశ్వర రావు వైలన్ పై, శ్రీ కుందుర్తి అరవింద్ మృదంగంతో సహకారాన్నందించారు. కార్యక్రమం తొలుత శ్రీ దక్షిణమూర్తి ధ్యాన శ్లోకంతో ఆరంభమై సుప్రసిద్ధ భైరవి అట తాళ వర్ణంతో కొనసాగించారు. తదుపరి చామరంలో (అంటే త్యాగరాజ సంప్రదాయంలో షణ్ముఖప్రియ) దీక్షితులవారి రచన సిద్ధివినాయకం పాడేరు. తరువాత శ్రీ త్యాగయ్య శ్రీరాగ పంచరత్నం వినిపించారు. తెలుగు వారు కావడం చేత సాహిత్య స్పష్టత పై ఎక్కువగా దృష్టి సారించారు. తరువాత కామవర్ధని లో స్వాతితిరునాళ్ రచన 'సారసాక్ష' పాడేరు. (త్యాగయ్య గారి సంప్రదాయం లో పంతువరాళి). స్వరసాహిత్య ప్రస్తారసహితంగానే గానంచేసినా మరింత రుచిరంగా, రసవంతంగా ఉండవచ్చు అనిపించింది.అనుభవం లో అది అందిపుచ్చుకోగలరు. తదుపరి మైసూర్ మహారాజు శ్రీ జయచామరాజ వడయార్ గంభీర నాట లో "శ్రీజాలందర" కృతి వినిపించారు. ఎక్కువ మంది వాగ్గేయకారుల రచనలు వినిపించాలన్న ప్రయత్నం స్వాగతించదగింది. యిక ప్రధాన అంశంగా ఖరహరప్రియ రాగంలోని సుప్రసిద్ధ త్యాగరాజ కృతి" చక్కని రాజమర్గం" ఎంచుకున్నారు.రాగాలాపనం రాగ రంజిత మైన సంగతులతో, ఆకారంచేర్చి పాడేప్రయత్న చేసారు– అభినందించదగ్గ విషయం. పాలపర్తి నాగేశ్వరరావు గారు సీనియర్ విద్వాంసులు కావటం చేత వైలన్ పై వారి అనుభవాన్ని జోడించి చక్కని రాజమార్గాన్ని దర్శింపచేశారు, పిమ్మట స్వరసాహిత్యప్రస్తారాలతో రాజమార్గంలో కృతి గానంచేశారు. అరవింద్ గారు పాటకి తగ్గ మృదంగ సహకారాన్నందించి, తదనుగుణ్య మైన తన్యావర్తనంతో మెప్పించారు. కళాకారుల సత్కార కార్యక్రమం వారి గురించిన పరిచయం,సంఘ గౌరవ కార్యదర్శి మరియు అపూర్వ కార్యదర్శి శ్రీ విశ్వేశ్వ రావు నిర్వహించిన అనంతరం, 'నారాయణతే నమోనమో' బెహాగ్ లో అన్నమయ్య కీర్తన,జానకీ రమణ 'కాపి' లో రామదాసు రచన, చివరిగా బాలమురళి తిల్లనాతో కార్యక్రమం కార్యదర్శి శ్రీ వల్లూరి కృష్ణాకిషోర్ ఆధ్వర్యంలో జయప్రదంగా ముగిసింది.

# విశాఖ మ్యూజిక్ అకాడెమి, విశాఖపట్నం




ప్రతియేటా జరుపుతున్నట్లే విశాఖ మ్యూజిక్ అకాడెమి అన్నమాచార్యులవారి 617వ జయంతి ని స్థానిక కళాభారతి ఆడిటోరియంలో తే 12.05.2025 ది నాటి సాయంత్రం నిర్వహించింది. ఈ సందర్భంగా కాకినాడకు చెందిన శ్రీమతి గుత్తుల అరుణ అన్నమయ్య రచనలను భక్తిరసభరితంగా గానంచేసి శ్రోతల ప్రశంసలనందుకున్నారు. అకాడెమి కార్యవర్గ సభ్యులు శ్రీ ఏ.పి. సూర్యనారాయణ మూర్తి గారు కళాకారుల పరిచయం గావించగా అకాడమి ఉపాధ్యక్షులు డా. పేరాల బాలమురళీకృష్ణ కళాకారులను ఫలప్రదానంతో సత్కరించారు.

శ్రీమతి అరుణ బౌళిరాగంలో "శ్రీమన్నారాయణ" కీర్తనతో సభను ఆరంభించి వరుసగా బిలహరి రాగంలో "ఘోరవిదారణ", రాగమాలికలో "ఎంత మాత్రమున", హిందోళరాగంలో "దేవదేవం భజే", భుజంగిణి రాగంలో "ఎదుట నున్నాడు వీడే", అంశాలను వినిపించారు. హంసనాదం రాగాలాపన అనంతరం "తెలిసితే మోక్షము", ద్విజావంతి రాగంలో "రామచంద్రుడితడు", కీర్తనలు వినిపించి వీనులవిందైన మోహన రాగాలాపన, స్వరకల్పనలతో "కొనరో కొనరో" అన్న రచనతో శ్రోతలను ఆకట్టుకున్నారు. మాండ్ రాగంలో "గోవిందహరి", కీర్తనను వినిపించి, ముఖ్యాంశంగా ఎన్నుకున్న పూర్వీకల్యాణి రాగాలాపన, "ఘుమ్మనియెడి" అన్న పల్లవితో సాగే కీర్తన, స్వరప్రస్తారాలు గాయని సాధనకు నిదర్శనంగా నిలిచాయి. తరువాత వరుసగా ఝంఝూటి, రేవతి, ఆభేరి, రాగాలలో రచనలు అనంతరం కేదారగౌళ రాగం లో " మాధవునకు మంగళం" అంటూ సభను రసభరితంగా ముగించారు శ్రీమతి అరుణ. వీరికి వాయులీనంపై శ్రీకాకుళం కు చెందిన శ్రీ సుసరాపు లక్ష్మీగణపతి శర్మ, మృదంగంపై విశాఖకు చెందిన శ్రీ యమ్. కామేష్ మేలైన సహకారం అందించి సభను రక్తికట్టించడంలో తమవంతు పాత్రను ఘనంగా పోషించారు. ఎప్పటిలాగే డా.పేరాలవారి సభాసమీక్ష కళాకారులను ప్రోత్సహించే విధంగా సాగి ప్రేక్షకుల కరతాళధ్వనులందుకుంది.

**– వియెస్సెన్మూర్తి,** విశాఖ మ్యూజిక్ అకాడెమి



**కమలాకర వైభవం,కార్యక్రమం-రాజమహేంద్రవరం లో తేది. 7.6.2025 స్థిరవారం సాయంత్రం 6 గం.ల నుండి కర్ణాటక సంగీత గాత్ర కచేరి శ్రీ నవనీత్ కృష్ణన్, చెన్నై – గాత్రం, డా. కె.వి. కృష్ణ, తిరుపతి – వయోలిన్, శ్రీ కమలాకర జగదీష్, చెన్నై – మృదంగం**

## శ్రీమతి లక్కరాజు శేషకుమారి స్మారక సంగీత శిక్షణా కేంద్రం, సరస్వతీ గానసభ, కాకినాడ.

### 4.6.2025 బుధవారం గాత్రవాద్యనృత్యవేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకల సభ.










అధ్యక్షులు శ్రీ కె.వి.ఎస్.ఆంజనేయమూర్తి; ముఖ్య అతిథులు గౌ.శ్రీ.సానా సతీష్ గారు ,పార్లమెంటు సభ్యులు; సంగీత విద్వాన్,రాష్ట్ర ప్రభుత్వ పురస్కార గ్రహీత శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు,గౌరవ అధ్యక్షురాలు విదుషి శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి, ఉపాధ్యక్షులు శ్రీ లక్కరాజు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ పేపకాయల రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇందు పాల్గొన్నారు.

## శ్రీమతి లక్కరాజు శేషకుమారి స్మారక సంగీత శిక్షణా కేంద్రం, సరస్వతీ గానసభ, కాకినాడ.

### 4.6.2025 బుధవారం గాత్రవాద్యనృత్యవేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకల సభ.










# కార్తికేయ కళాక్షేత్రం, విశాఖపట్నం










కార్తికేయ కళాక్షేత్రం (విశాఖపట్నం) ఆధ్వర్యంలో మే 3వ తేదీ నెలవారీ కచేరీలో భాగంగా స్థానిక బి.వి.కె. కళాశాలలో ముందుగా ప్రొ. వి. గౌరీ రామ్మోహన్ గారి శిష్యులచే త్యాగరాజ కీర్తనలు గానము జరిగినది. కుమారి యం. ఆముక్త మాల్యద, కుమారి. వై. కనిష్క, కుమారి జి. ఋషితలక్ష్మి, కుమారి వి. శ్రీ హర్షిత చక్కని త్యాగరాజ కృతులు ఇంత సౌఖ్యము, మారుబల్క మొ. కృతులు ఆలపించి సభను ప్రారంభించిరి. వీరికి వైలెన్ పై శ్రీ ఎ.వి.కె. ఆదిత్య, మృదంగంపై శ్రీ ఎన్. కార్తీక్ సహకరించారు. తరువాత త్యాగరాజ ''త్యాగరాజ హృదయధ్వని – రసానుభవము'' అనే అంశముపై శ్రీ ఆలమూరు విజయభాస్కర్ గారు అద్భుతమైన ప్రసంగాన్ని అందించారు. తెలిసిరామ చింతన, మనసులోని మర్మము, వాచామగోచరమే, సొగసుగా మృదంగ తాళము, మానము లేదా మొ. కృతులు వివరిస్తూ త్యాగరాజస్వామి హృదయభావము ఏమై ఉంటుందో తెల్పుతూ వాటిని రస సిద్ధి కొరకు ఎలా ఆలపించారో వివరించారు. ఆ కృతులు వారి శ్రీమతి ఆలమూరు రాధాకుమారి గారు చక్కగా మంచి గాత్రములో ఆలపించారు. వీరికి వైలన్ పై శ్రీ ఎస్. పార్థివ మృదంగంపై శ్రీ ఎం. కామేష్ సహకరించి సభను రక్తి కట్టించారు. శ్రీ వీరఘంట చంద్రశేఖర్ గారు కళాకారులను సత్కరించారు. శ్రీమతి నిష్టల కృష్ణవేణి సభను నిర్వహించారు.



**కమలాకర వైభవం,కార్యక్రమం-రాజమహేంద్రవరం లో తేది. 7.6.2025 స్థిరవారం సాయంత్రం 6 గం.ల నుండి కర్ణాటక సంగీత గాత్ర కచేరి శ్రీమతి వేలూరి లక్ష్మీ తులసీ విశ్వనాత్, రాజమండ్రి – గాత్రం, డా. కె.వి. కృష్ణ, తిరుపతి – వయోలిన్, శ్రీ జి. వేంకటరావు, విశాఖపట్టనం - మృదంగం**





కాకినాడ శ్రీ వాగ్గేయకార మండపంలో 29.5.2025 న జరిగిన "పార్వతీ కల్యాణం" కూచిపూడి యక్షగానం లో పాల్గొన్న కళాకారులు.నాట్య గురువు డా.శ్రీ పసుపర్తి శ్రీనివాస శర్మ.నిర్వహణ:శ్రీమతి పెద్దాడ సూర్య కుమారి. నృత్యరూపకంలోని ఒక దృశ్యం.




" లాలిత్యం " (23మార్చ్)హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమం లో విద్వాన్ శ్రీ డి.శ్రీనివాస్ వీణ కచేరి. సర్వశ్రీ గాయత్రి శివాని,సి.హెచ్.రామకృష్ణ,ఎం. చంద్రకాంత్ సహకారాలు.



శంకర జయంతి సందర్భంగ రామభద్ర క్షేత్రంలో వీణావిద్వాన్ శ్రీ దుడ్డు సీతారామయ్యకు అభినందన సత్కారం.





సరస్వతీ గానసభ,కాకినాడ వారు నిర్వహిస్తున్న శ్రీమతి లక్కరాజు శేషకుమారి స్మారక సంగీతశిక్షణా కేంద్రం వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవంలో ముఖ్య అతిథులు గా విచ్చేసిన విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాసరాజారావు,కాకినాడ పార్లమెంటు సభ్యులు గౌరవ శ్రీ సానా సతీష్ గారలు ప్రసంగిస్తున్న దృశ్యం.

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721